

పింఛన్ల పండుగ

- ఒకే రోజు ఇళ్లవద్దే పెంచిన మొత్తం అందుకున్న అవ్వాతాతల ఆనందం

కూటమి ప్రభుత్వం పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం జిల్లా అంతా పండుగలా సాగింది. ఉదయం ఆరింటికే అవ్వాతాతల వాకిట్లో సచివాలయ సిబ్బంది వాలిపోయారు. ఒకేసారి ఏడువేలు అందుకున్న కళ్లు ఆనందంతో మెరిసాయి. ఆరువేలు అందుకున్న దివ్యాంగులు, పదివేలు, పదిహేను వేలు వంతున అందుకున్న దీర్ఘవ్యాధులున్నవారు కన్నీటితో చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. శాసనసభ్యులు, కూటమి పార్టీల నాయకులు పింఛను అందించి, ఈ సంబరాల్లో పాల్గొన్నారు. ఒకే రోజు జిల్లాలో 94 శాతం మందికి ఇంటివద్దనే పింఛన్లు అందించి సచివాలయ సిబ్బంది శభాష్ అనిపించుకున్నారు. దీంతో ఎన్నికల కోడ్ వేళ పింఛన్లు అందకుండా చంద్రబాబు కుట్ర చేశారంటూ జగన్ చేసిన ప్రచారం అబద్ధమని తేలిపోయింది. వలంటీర్లు లేకుండా పంపిణీ అసాధ్యమన్న వాదనా వీగిపోయింది.

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి



జిల్లాలో సోమవారం పింఛన్ల పంపిణీ సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు వంటి లబ్ధిదారులు ఉదయాన్నే ఉద్యోగులు అందించిన డబ్బుల్ని చూసి మురిసిపోయారు. కొందరికి రూ.7 వేలు, మరికొందరికి రూ.10 వేలు, ఇంకొందరికి రూ.15 వేలు.. ఇలా పెద్ద మొత్తాలు పెన్షనర్లకు ఇవ్వడం ఇదే తొలిసారని లబ్ధిదారులు చంద్రబాబును కొనియాడారు. మళ్లీ మళ్లీ ఆ డబ్బుల్ని లెక్కిస్తూ ఆనంద భాష్పాలు కార్చారు. ఈ డబ్బులతో ఎవ్వరి మీదా ఆధారపడకుండా బతికేస్తామని చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తొలి నెలలోనే పెంచిన పింఛన్లను అందజేసింది. కలెక్టర్ సుమిత్‌కుమార్ పూతలపట్టు మండలం పేటమిట్టలో ఎమ్మెల్యే మురళీమోహన్‌తో కలిసి పింఛన్లను అందించారు. గుడుపల్లె, శాంతిపురంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్, పలమనేరులో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, చిత్తూరు నగరం, రూరల్‌లో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, వెదురుకుప్పం, పెనుమూరులో ఎమ్మెల్యే థామస్, నగరిలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, పుంగనూరులో టీడీపీ ఇన్‌చార్జి చల్లా బాబు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు.

ఇతడి పేరు యశ్వంత్. పూతలపట్టు మండలం పేటమిట్ట గ్రామం. పుట్టినప్పటి నుంచే వైకల్యంతో మంచానికే పరిమితమయ్యారు. ఇతడి తండ్రి సుబ్రమణ్యం పీలేరు ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తూ పదేళ్ల కిందట రోడ్డు ప్రమాదంలో మరణించారు. అప్పట్నుంచి ఇతడి బాగోగులను తల్లి కల్పన చూసుకుంటోంది. సోమవారం ఇతడికి ఎమ్మెల్యే మురళీమోహన్, కలెక్టర్ సుమిత్‌కుమార్ కలిసి ప్రభుత్వం పెంచిన పింఛన్‌ను రూ.15 వేలు అందించారు. మాటలు కూడా సరిగా రాని అతడు నవ్వుతూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.



యశ్వంత్‌కు రూ.15 వేల పింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

ఈమె పేరు అన్నపూర్ణమ్మ. వయసు 86. చిత్తూరు నగరం వీరభద్రకాలనీలో జీవిస్తోంది. ఈమె ఇద్దరు కుమార్తెలూ పెళ్ళి చేసుకుని వేరుగా ఉంటున్నారు. పింఛనే ఆమెకే జీవనాధారం. పెంచిన పింఛన్ రూ.4 వేలతో పాటు మరో రూ.3 వేలు ఇవ్వడంతో ఇంటి పైకప్పు వేసుకుంటానని అంటోంది. ఇప్పుడు రూ.4 వేలు పింఛను కావడంతో మూడు పూటలా తినే అవకాశం కలిగిందని ఆనందం వ్యక్తం చేసింది. బతికినంతకాలం చంద్రబాబును పెద్ద కొడుకుగా అనుకుంటానని చెప్పింది.

ఈమె పేరు గోవిందమ్మ(75). చిత్తూరు నగరంలోని బొందు వీధిలో జీవిస్తోంది. ఈమెకు భర్త, పిల్లలు లేరు. పింఛనే జీవనాధారం. వృద్ధాప్యం కారణంగా వండుకునే శక్తి కూడా లేదు. పక్కింటివారికి పింఛన్ సొమ్ములో కొంత ఇచ్చి వారి వద్ద భోజనం చేస్తోంది. దీంతో మందులకు తక్కువయ్యేది. ఇప్పుడు పింఛను పెరగడంతో మూడు పూటల భోజనం, మందులకూ సరిపోతుందని ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం అందిన రూ.7 వేలను మళ్లీ మళ్లీ చూసుకుని మురిసిపోయింది.





ఈయన పేరు శివప్రసాద్. పులిచెర్ల మండలం మేకలవారిపల్లె గ్రామం. పదేళ్ల కిందట రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఈయన మాట్లాడలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యారు. గత ప్రభుత్వం ఈయనకు రూ.5 వేలు పింఛను అందించేంది. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం మూడు రెట్లు పెంచి రూ.15 వేలు ఇవ్వడంతో ఆయన భార్య ఆనందానికి అవధుల్లేకపోయాయి. ఒక్కసారిగా ఇంత పెద్ద మొత్తం చూస్తాననుకోలేదని అన్నారు. ఈ మొత్తం తమ కుటుంబానికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.

తొలి రోజు 94 శాతం పింఛన్ల పంపిణీ

చిత్తూరు (సెంట్రల్): జిల్లాలో తొలిరోజున 94 శాతం పింఛన్ల పంపిణీ జరిగింది. 2,71,696 మందికి రూ.181.02 కోట్లు విడుదలయ్యాయి. సోమవారం ఉదయం 6 నుంచి సచివాలయ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేపట్టారు. 2,54,714 మందికి పింఛన్లు అందజేశారు. మిగిలిన 16,982 మందికి మంగళవారం పంపిణీ చేయనున్నట్లు డీఆర్‌డీఏ అధికారులు తెలిపారు.



చౌడేపల్లె మండలం బోయకొండ ఆర్‌ఆర్ కాలనీకి చెందిన జహీరాబీ(35)కి పుట్టుకతోనే రెండు చేతులు లేవు. దీంతో ఆమె తల్లిదండ్రులు నానమ్మ వద్ద వదిలేసి బతుకుతెరువు కోసం వెళ్లిపోయారు. అప్పట్నుంచి ఈమె నానమ్మ రహమత్‌బీతో కలిసి బోయకొండ పరిసరాల్లో బిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్నారు. పెంచిన పింఛనుతో ఆర్థిక భరోసా వచ్చిందని, ఇక బిక్షాటన చేయాల్సిన అవసరం లేదని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

- కలయా.. నిజమా

ఒకటో తారీఖే జీతం

ప్రభుత్వ ఉద్యోగుల్లో ఆనందం

ఒకటో తేదీనే జీతాలు. ఇది ఒకప్పుడు కామన్. ఇప్పుడు ఆశ్చర్యం. ఎందుకంటే.. జగన్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు పడిన దాఖలాల్లేవు. అసలు ఏ తేదీన జీతాలు వస్తాయో తెలియని పరిస్థితి. అలాంటిది కూటమి ప్రభుత్వం ఒకటో తేదీన జీతం జమ చేసింది. దీంతో తొలిరోజే జీతం చూసుకుని ఎన్నేళ్లయిందోనని ఉద్యోగులు ఆనందం వ్యక్తంచేశారు. ఇది కలా.. నిజమా అన్నట్లుగా చర్చించుకున్నారు. జిల్లాలో 98 ప్రధాన ప్రభుత్వ శాఖల్లో 25,748 మంది ఉద్యోగులకు జూన్ నెల జీతాలకింద సుమారు రూ.135 కోట్లు అందజేయాల్సి ఉంది. ఒకటో తేదైన సోమవారం రాత్రి వరకు వారి ఖాతాల్లో డబ్బులు జమవుతున్నాయి. ఈ రాత్రికే పూర్తికావచ్చని అధికారులు చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతినెలా ఒకటో తేది రెవెన్యూ, జ్యుడిషియల్, ఖజానా, మెడికల్, పోలీసు, సచివాలయ తదితర పది శాఖల్లోపు ఉద్యోగులకే జీతాలు పడేవి. మిగిలిన వారికి విడతల వారీగా 15వ తేదీ వరకు జమయ్యేవి. దీంతో సకాలంలో ఈఎంఐలు కట్టలేక.. పలువురు డిఫాల్టర్లు అయ్యారు. అందుకని కొందరు అధిక వడ్డీలకు అప్పు చేయాల్సి వచ్చింది. గతంలో పీఆర్సీ, డీఏల కోసం ఎదురుచూసిన ప్రభుత్వ ఉద్యోగులు.. గత ఐదేళ్లలో జీతాలిస్తే చాలు అన్నట్లుగా మారారు. అలాంటి వీరికి ఒకటో తేదీన జీతం పడేసరికి ఆనందం వ్యక్తంచేశారు.

విశ్రాంత ఉద్యోగులకూ..

జిల్లాలోని 12,505 మంది ప్రభుత్వ పెన్షనర్లకు సైతం రూ.62.52 కోట్లు సోమవారం రాత్రి వరకు జమవుతూ ఉండటంతో వారి మోముల్లో ఆనందం కనిపించింది. వారికి కూడా ప్రతినెలా 10 లేదా 15వ తేదీ తర్వాతే పెన్షన్ డబ్బులు పడేవి. మందుల కొనుగోళ్లకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. వీరికీ పెన్షన్ల జమ సోమవారం రాత్రికంతా పూర్తవుతుందని అధికారులు తెలిపారు.

- చిత్తూరు కలెక్టరేట్

శాంతిపురం డిప్యూటీ సర్వేయర్ సస్పెన్షన్

శాంతిపురం, జూలై 1: శాంతిపురం మండల డిప్యూటీ సర్వేయర్ సద్దాం హుస్సేన్‌ను సస్పెండు చేస్తూ జేసీ శ్రీనివాసులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. భూమి సర్వే చేసి హద్దులు చూపడానికి జూన్ 27న రూ.లక్ష డిమాండ్ చేశారని ఇతడిపై ఓ రైతు ఫిర్యాదు చేశారు. దీనిపై జేసీ విచారణకు ఆదేశించారు. విచారణ నివేదిక మేరకు డిప్యూటీ సర్వేయర్‌ను సస్పెండ్ చేస్తూ జేసీ ఉత్తర్వులు జారీచేశారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని అంతవరకు శాంతిపురంలోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు.



అవ్వా తాతలకు అండగా ఎన్టీఆర్ భరోసా



కల్లూరు, జూలై 1: పులిచెర్ల మండలంలోని అన్ని పంచాయతీల్లో సోమవారం పించన్ల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు రామనాథంనాయుడు ప్రారంభించారు. ఎల్లంకివారిపల్లి, కొక్కువారిపల్లిలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టీడీపీ నాయకులు సుబ్బారెడ్డి, ధనంజయనాయుడు, మురళీధర్ నాయుడు, సుబ్రమణ్యంనాయుడు, సుదర్శన్‌నాయుడు, మునికృష్ణ, సుబ్రమణ్యం, నూర్‌బాషా, గోపినాయుడు, మునికృష్ణమ నాయుడు, సింధురవి, అబ్బాస్, కరుణాకర్ నాయుడు, అనీల్, సర్దార్, వెంకటమునినాయుడు, రామకృష్ణమ నాయుడు, రమేష్‌నాయుడు, సుధాకర్ పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న చంద్రబాబు

రొంపిచెర్ల, జూలై 1: ఎన్నికల్లో ఇచ్చిన మాటను ముఖ్య మంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారని పుంగనూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి చలా రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండలంలోని బొమ్మయ్య గారిపల్లె కురవపల్లెలో పించన్లను పంపిణీని ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ఉయ్యాల రమణ, ఐ-టీడీపీ నియోజకవర్గం అధ్యక్షుడు గూడూరు హరిబాబు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు సహదేవ, నాగిశెట్టి నాగరాజ, ఇమ్రాన్‌ఖాన్, రామమూర్తి, సిద్ధయ్య, మదన్ మోహన్‌రెడ్డి, అమరనాథరెడ్డి, షేక్ కరీముల్లా, హయద్‌బాష పాల్గొన్నారు.

చౌడేపల్లె: టీడీపీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి పార్టీ శ్రేణులతో, సచివాలయ సిబ్బందితో కలసి లబ్ధిదారుల ఇళ్ల వద్దే పింఛన్ పంపిణీ చేశారు. ● బోయకొండలో టీడీపీ నాయకులు సుబ్బు ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు అవ్వాతాతలు పాలాభిషకం చేశారు. అలాగే స్థానిక గోసలకురప్పల్లె, పరికిదొనలో పాలాభిషేకం నిర్వహించారు. టీడీపీ నాయకులు ప్రదీప్‌రాజు, బోయకొండ సుబ్రహ్మణ్యం, గిరిరాజు, కళ్యాణ్, జంపాల శ్రీనివాసులు నాయుడు, హరి, కార్తీక్ పాల్గొన్నారు.



కురవపల్లెలో పింఛన్ పంపిణీ చేస్తున్న చల్లాబాబు



గోసలకురప్పల్లెలో దివ్యాంగుడైన వెంకటరమణకు పింఛన్ పంపిణి చేస్తున్న రమేష్‌రెడ్డి

కోడి పందెంపై దాడులు

పుంగనూరు రూరల్, జూలై1: మండలంలోని భీమగానిపల్లె పంచాయతీ రాంపల్లె వద్ద కోడి పందెం ఆడుతున్నట్లు ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ సుబ్బారెడ్డి తెలిపారు. వారి నుంచి రెండు కోడి పుంజులు, రూ.3750 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వివరించారు.

రామకుప్పంలో రేపు వేలం పాటలు

రామకుప్పం, జూలై 1: రామకుప్పం పంచాయతీకి సంబంధించి 2024-25 సంవత్సరానికి గానూ వివిధ వేలం పాటలు బుధవారం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ ఈశ్వరన్న, ఈఓఆర్డీ రాధాకృష్ణ తెలిపారు. వారపుసంత, దినసరి కూరగాయాల మార్కెట్, ప్రైవేటు బస్టాండు, 10దుకాణాలకు వేలం పాటలను బుధవారం ఉదయం 11గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి గల వారు ఉదయం 11 గంటలు లోగా నిర్ధేశించి డిపాజిట్ మొత్తాలను చెల్లించి, సాల్వెన్సీ సర్టిఫికెట్‌లు అందజేయాలని కోరారు.

అతిసార నివారణపై అవగాహన ర్యాలీ

సోమల, జూలై 1: సోమల దళితవాడలో అతిసార నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి ప్రదీప్‌కుమార్ రెడ్డి మాటాడుతూ పిల్లలకు తప్పనిసరిగా రోటా వైరస్, తట్టు నివారణకు టీకాలు వేయించాలన్నారు. విటమిన్-ఎ సిరప్ తాగించాలన్నారు. హెచ్ఎం పరిమళ, సీహెచ్‌వో అమరనాథ్, వైద్య సిబ్బంది, ఆశలు పాల్గొన్నారు.

పలమనేరు
కుప్పం/పుంగనూరు

కోలాహలంగా పింఛన్ల పంపిణీ

బైరెడ్డిపల్లె/ గుడుపల్లె, జూలై 1 : బైరెడ్డిపల్లె మండలంలో టీడీపీ మండలాధ్యక్షుడు కిశోర్ గౌడు, ప్రధానకార్యదర్శి సుబ్రమణ్యంశెట్టి తదితరులు పింఛన్లను పంపిణీ చేశారు.



● బైరెడ్డిపల్లెలో పింఛన్ల పంపిణీ చేస్తున్న కిశోర్‌గౌడు, సచివాలయ సిబ్బంది

గుడుపల్లె మండలంలో అన్ని గ్రామాల్లో పెన్షన్ పంపిణీ పండుగలా జరిగింది. మల్దేపల్లెలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, గుడుపల్లెలో నియోజక వర్గ టీడీపీ విస్తరణ విభాగం కన్వీనర్ చంద్రశేఖర్, టీడీపీ ప్రధాన కార్యదర్శి భానుమూర్తి, సోడిగానిపల్లెలో పార్టీ మండల అధ్యక్షులు బాబునాయుడు, అగరంలో క్లస్టర్ ఇన్‌చార్జి హేమాంబర్‌గౌడ్, యామగానిపల్లెలో వన్నెకుల క్షత్రియ అధ్యక్షులు శ్రీనివాసులు, కుప్పిగానిపల్లెలో మాజీ జడ్పీటీసీ చంద్ర, ఆయా గ్రామా ల్లోని నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బందితో కలిపి పింఛన్లు పంపిణీ చేశారు.

95 శాతం పింఛన్ల పంపిణీ

చౌడేపల్లె, జూలై1: మొదటి రోజే 95 శాతం సామాజిక పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో శివప్రసాద్ పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ మండలంలో 6,707 మంది లబ్ధిదారులు ఉండగా సాయంత్రం 5 గంటలకు 6,378 మందికి పింఛన్ పంపిణీ చేశామని వివరించారు.

సోమలలో పాలాభిషేకాలు

సోమల, జూలై 1: సోమల మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వాడవాడలా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చిత్ర పటాలకు లబ్ధిదారులు, టీడీపీ నాయకులు పాలాభిషేకం జరిపారు. సోమల బస్టాండ్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు, సోమల సచివాలయం వద్ద ఎన్డీఏ నాయకులు, పెద్దఉప్పరపల్లె, ఇరికిపెంట, కందూరు తదితర గ్రామాల్లో స్వీట్లు పంచారు. అలాగే లబ్ధిదారులకు నాయకులు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ, జనసేన మండల అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు, నాగభూషణం రాయల్, పి.శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపీపీ ఉమాపతినాయుడు, వరదం జనార్ధన్, శ్రీనివాసులునాయుడు, కోటీశ్వరరావు, మునీశ్వరరావు, శివశంకర్, మహేంద్రబాబు, ముత్యాల వెంకటరత్నం, హరిప్రసాద్, ఎమ్మార్పీఎస్ మురళీ, రామనాథం, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా పింఛన్ల జాతర

కుప్పం, జూలై 1: పేదరికంలేని సమాజ నిర్మాణమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. కుప్పం పురపాలక సంఘం పరిధిలోని వరదరాజుల స్వామి ఆలయంలో పూజలు చేసిన అనంతరం ఆయన అదే ప్రాంతంలో సచివాలయ సిబ్బందితో కలిసి సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి వృద్ధులకు, వికలాంగులకు, అనారోగ్యగ్రస్తులకు పెరిగిన పింఛన్లను పంపిణీ చేశారు. కుప్పం డిపోకు పైలెట్ ప్రాజెక్టు కింద ఎలక్ట్రిక్ బస్సులు తీసుకొస్తామని చెప్పారు. టీడీపీ కుప్పం మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, నాయకులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీలోని బొమ్మిదొడ్డి గ్రామంలో పింఛన్ల పంపిణీ ని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ప్రారంభించారు. ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు. పెరిగిన పింఛనతోట కలిపి రూ.7వేలు అందించారు. మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సదుం: సదుం బస్టాండులో తెలుగుదేశం జెండా కట్టి, సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌ల చిత్రటాలకు పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. లబ్ధిదారుల ఇళ్లవద్దే పింఛన్లు పంపిణీ చేశారు. మండల పరిధిలో తొలిరోజున 90 శాతం పంపిణీ పూర్తి చేసినట్లు ఎంపీడీవో రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి, మహేశ్వరరెడ్డి, పవన్ కుమార్, మునిరెడ్డి, కృష్ణయ్య, గౌతమ్‌రెడ్డి, రత్న, వసంతకుమార్, ముని కృష్ణయ్య, మునిరాజ, ఆర్మీ రమేశ్, రమణారెడ్డి, సాయికుమార్, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు: పుంగనూరులో మున్సిపల్, సచివాలయ అధికారులు, సిబ్బంది, టీడీపీ, జనసేన నాయకులు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. సీఎం చంద్రబాబు మాటప్రకారం పెంచిన ఫించన్ రూ.7వేలు అందించారు. పుంగనూరు మున్సిపాలిటీలోని నక్కబండ, ఏటిగడ్డపాళ్యంలో లబ్ధిదారులకు టీడీపీ బీసీసెల్ కార్యదర్శి ఎం.శ్రీకాంత్ ఆధ్వర్యంలో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణ పరిధిలో 5525మందిగాను 5వేల మందికి ఫించన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. మండల పరిధిలో 8318మంది గాను 8వేలమందికి పంపిణీ చేసినట్లు ఎంపీడీవో మునిరెడ్డి తెలిపారు. కొత్తయిండ్లు, మేలుపట్ల, కుమ్మర వీధి తదితర ప్రాంతాల్లో టీడీపీ నాయకులు కేక్‌కట్ చేశారు. పింఛన్ దారులకు భోజన వసతులు కల్పించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు ఎం. శ్రీకాంత్, సుబ్రహ్మణ్యంరాజు, దినేశ్, సీవీరెడ్డి, మాధవరెడ్డి, పోలీస్‌గిరి, చక్రవర్తి, చంద్ర, ప్రసాద్, గంగాధర్, డికె.శ్రీనివాసులు, సుబ్బన్న, కుమార్, రవి కుమార్, రాఘవ, జనసేన నాయకులు పగడాల రమణ, నరేశ్‌రాయల్, విరూపాక్షి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కుప్పం లక్ష్మీపురంలో వృద్ధురాలికి పింఛను అంద జేస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల, రాజ్‌కుమార్



బొమ్మిదొడ్డిలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి



సదుంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం

ప్రజల మధ్యే ఉంటా :

పలమనేరు : పలమనేరు నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో నే ఉంటానని మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ పేర్కొన్నారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో వైసీపీ నాయకులతో సమావేశం అయ్యారు. అనంతరం వారితో కలిసి గుడియాత్తం రోడ్డుపక్కన టీ తాగారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు.



చౌడేపల్లె పంచాయతీ గోసలకురపల్లెలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు వృద్ధుల పాలాభిషేకం

● పెన్షనర్ల మాట

పెరిగిన పింఛన్లతో భరోసా

పెరిగిన పింఛనుతో తమకు ఆర్థిక భరోసా లభించిందని పెన్షన్‌దారులు ఆనందం వ్యక్తంచేశారు. పింఛనే జీవనాధారమైన చాలామంది.. ఇక మూడుపూటలా తాము తినగలిగే పరిస్థితి వచ్చిందని సంబరపడ్డారు. వారి మాటల్లోనే.. - చిత్తూరు, ఆంధ్రజ్యోతి

ఇక బిడ్డలకు భారమవ్వను



అమ్మో.. ఇన్నాళ్లు పింఛన్ సొమ్ము సరిపోక అరకొర జీవితాన్ని గడుపుతూ మందులకు ఇబ్బంది పడేదాన్ని. కష్టపడి జీవిస్తున్న బిడ్డలకు భారమయ్యాను. చంద్రబాబు దేవుడిలా మారి మాకు పింఛన్ పెంచారు. ఇక నా తిండికి, మాత్రలకు పింఛను సరిపోతుంది. బిడ్డలకు భారమవ్వను. చంద్రబాబు ప్రభుత్వానికి దండాలు. - మీనాక్షి, సదుం

నిద్రలేచేసరికి చేతికి డబ్బు



ఎన్నికల సమయంలో ఎంతో మంది ఇతర పార్టీల వాళ్లు వచ్చి చంద్రబాబు పింఛన్లు పెంచరు. సకాలంలో ఇంటి వద్ద అందించరంటూ దుష్ప్రచారం చేశారు. నేను నమ్మకపోయినా ఎక్కడో కాస్త సందేహం ఉండేది. నిద్ర లేచి బయటికి రాగానే సచివాలయ ఉద్యోగులు వచ్చి నా చేతిలో రూ.500 నోట్లు 14 పెట్టారు.
- వెంకటప్ప,దిగువగొర్రెలదొడ్డి, గంగవరం మండలం

ప్రశాంతంగా బతికేస్తా



ఎన్నికల సమయంలో నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కాలం గడుపుతుంటారు. కానీ, చంద్రబాబు మాత్రం పెన్షన్ పెంచడంతో పాటు బకాయిలు కలిపి రూ.7 వేలు అందించడం గొప్ప విషయం. ప్రస్తుత పరిస్థితుల్లో బంధువులు కూడా ఇలాంటి సాయం చేయరు. వందేళ్లు దాటిన నేను ఈ డబ్బుతో ప్రశాంతంగా బతికేస్తా. - అవుల మునెమ్మ, రామభద్రాపురం, గుడిపాల

నమ్మి గెలిపించాం



చంద్రబాబు ఎన్నికల సమయంలో పింఛన్లను పెంచతానన్నారు. చెప్పిన మాట ప్రకారం వెంటనే పింఛన్ పెంచారు. చంద్రబాబు మాటల్ని నమ్మి ఓటేసి గెలిపించాం. ఆయన మాట నిలబెట్టుకోవడంతో మాకు గర్వంగా ఉంది. - నామగిరిబాయి(90), తేరువీధి, పుంగనూరు

దర్జాగా జీవనం సాగిస్తా



చంద్రబాబు ఎన్నికల్లో చెప్పిన మాట నిలబెట్టుకున్నారు. గతంలో నాకు రూ.3 వేలు దివ్యాంగుల పింఛన్ వచ్చేది. ఇప్పుడు రూ.6 వేలు వస్తోంది. దీంతో ఏ చీకు చింతా లేకుండా, ఎవరికి భారమవ్వకుండా దర్జాగా బతికేస్తా. - దొరస్వామి, తాళంబేడు గ్రామం, చిత్తూరు రూరల్ మండలం

గత మూడు నెలలు ఇబ్బంది పెట్టారు



గడచిన మూడు నెలలు పింఛన్ కోసం బ్యాంకులు, సచివాలయాలు చుట్టూ తిరిగి ఎన్నో ఇబ్బందులు పడ్డాను. అప్పట్లో ఎండలు ఎక్కువగా ఉండడంతో సొమ్మసిల్లి పడిపోయాను. పింఛన్ కోసం వెళ్లిన నా వయసువారు బయటి ప్రాంతాల్లో చనిపోయారు. చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.7 వేలను ఇళ్ల ఇవద్దే అందించడం ఆనందంగా ఉంది. రామరాజ్యం చంద్రబాబుతోనే సాధ్యం.
- అర్జునప్ప (90), యామగానిపల్లె, గుడుపల్లె మండలం

జీవితాంతం రుణపడి ఉంటాం



పదేళ్ల కిందట నా భర్త అనారోగ్యంతో మృతి చెందగా, అప్పటి నుంచీ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న నాకు, ఈ పెంచిన పింఛన్ మందులకు ఉపయోగపడుతుంది. మాకు ఇంతటి మేలు చేసిన చంద్రబాబుకు జీవితాంతం రుణపడి ఉంటాం.
- ఆయేషాబేగం, జవుకుపాళ్యం, బైరెడ్డిపల్లె మండలం

ఇంతకన్నా ఏం కావాలి



సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ డబ్బులు పెంచి, ఉద్యోగుల ద్వారా ఒకటో తేదీ ఉదయాన్నే అందించారు. గతంలో మాలాంటి వారికి ఇచ్చే రూ.3 వేలు పింఛన్‌ను ఇప్పుడు రూ.6 వేలకు పెంచారు. ఇక ఏ చీకూ చింతా లేకుండా ప్రశాంతంగా గడిపేస్తాం. ఇంతకన్నా ఏం కావాలి.
- నాగయ్య, దివ్యాంగుడు, వెదురుకుప్పం కాలనీ

'ఎన్టీఆర్ భరోసా' చారిత్రాత్మక ఘట్టం: ఎంపీ

చిత్తూరు సిటీ, జూలై 1: ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఒక చారిత్రాత్మక ఘట్టమని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఒకటో తేది పెంచిన పింఛన్ల పంపిణీని విజయవంతంగా నిర్వహించారన్నారు. జూలై నెల ఇవ్వాల్సిన రూ.4 వేల పింఛను, మూడు నెలల అరియర్స్ కలిపి రూ.7 వేలు అందుకున్న అవ్వా తాతల కళ్లల్లో ఆనందం చూశామన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేయడం దేశ చరిత్రలో ఎక్కడా జరగలేదన్నారు.

16 మండలాల్లో వర్షం

చిత్తూరు కలెక్టరేట్, జూలై 1: గడచిన 24 గంటల్లో 16 మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పాలసముద్రంలో 30.2, కార్వేటినగరంలో 21.2, శ్రీరంగరాజపురంలో 18.8, రామకుప్పంలో 18.8, వి.కోటలో 18.0, నగరిలో 11.2, విజయపురంలో 10.8, కుప్పంలో 8.2, ఐరాలలో 5.2, వెదురుకుప్పంలో 4.2, నింద్రలో 4.2, గుడిపాలలో 4.2, శాంతిపురంలో 3.6, పెనుమూరు, పూతలపట్టు, చిత్తూరు రూరల్‌లో 1.0మిమీ వంతున వర్షపాతం నమోదైంది.

కలెక్టర్ అటెండర్ ఆత్మహత్య



కుప్పుస్వామి (ఫైల్ ఫొటో)

చిత్తూరు, జూలై 1: కలెక్టర్ సుమిత్‌కుమార్ వద్ద అటెండర్‌గా పనిచేస్తున్న కుప్పుస్వామి సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం.. సాంఘిక సంక్షేమశాఖకు చెందిన ఈయన డిప్యుటేషన్‌పై కొన్నేళ్లపాటు జేసీ-2 వద్ద అటెండర్‌గా పనిచేశారు. ఇటీవల కలెక్టర్‌కు అవసరం కావడంతో ఆయనకు అటెండర్‌గా చేరారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా సోమవారం ఉదయం ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకుని మృతి చెందారు. ఇతడికి భార్య, పిల్లలు ఉన్నారు.

ఇదే.. అప్పుడెందుకు సాధ్యం కాలేదు?

వలంటీర్లు లేకున్నా ఇళ్లకు పింఛన్లు ● ఉద్దేశపూర్వకంగా గత మూడు నెలలు ఇబ్బంది పెట్టిన ప్రభుత్వం

చిత్తూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి): అప్పటిలాగే ఇప్పుడూ వలంటీర్లు లేరు. సచివాలయ ఉద్యోగులూ అప్పటివారే. కానీ సోమవారం ఇంటింటికీ పింఛన్ల పంపిణీజరిగింది. అదే.. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఎందుకు సాధ్యం కాలేదు. అంటే.. ఎన్నికల వేళ వైసీపీకి ఉపయోగపడేందుకే ఉద్దేశపూర్వకంగా పింఛన్ల పంపిణీలో వృద్ధులను ఇబ్బంది పెట్టారని తెలుస్తోంది. ఎన్నికల సమయంలో వలంటీర్లతో పింఛన్లు పంపిణీ చేస్తే ఓటర్లను ప్రలోభపెట్టే అవకాశముందని ఎన్నికల సంఘం భావించింది. దీంతో ఎన్నికల కోడ్ వచ్చాక వలంటీర్లతో పంపిణీ చేయొద్దంటూ ఆదేశాలిచ్చింది. దీన్ని వైసీపీ ఎన్నికల్లో తనకు అనుకూలంగా మార్చుకోవాలని భావించింది. పింఛన్ల పంపిణీని టీడీపీ అడ్డుకుందంటూ ప్రచారం చేసింది. సచివాలయాల వద్ద కొందరికి, బ్యాంకు ఖాతాలకు మరికొందరికి పింఛన్ సొమ్మును అందించి ఇబ్బంది పెట్టింది. అప్పట్లో ఎండలు అధికంగా ఉండడంతో పింఛన్ల కోసమని వెళ్లిన వృద్ధుల్లో.. గుడిపాల, కార్వేటినగరం మండలాల్లో ఇద్దరు వడదెబ్బ కారణంగా మృతి చెందారు. సచివాలయం.. ఇతర శాఖల ఉద్యోగులతో ఇళ్ల వద్దే పంపిణీ చేయమని టీడీపీ నాయకులు అధికారులకు వినతిపత్రాలను అందించి పోరాడిన ఫలితం లేకుండా పోయింది. ఇప్పుడు టీడీపీ అధికారంలోకి వచ్చాక వలంటీర్లు లేకున్నా, సచివాలయ సిబ్బందితో ఒకరోజే 94శాతం మందికి పింఛన్లు అందించారు. అప్పట్లో వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఇంటింటికీ పింఛన్లను అందించలేదని ఈ ఘటనతో తేలిపోయింది.



పడిపోయిన నన్ను లేపి నిలబెట్టాడు

'పదేళ్లయింది నా నడుం కింది బాగమంతా చచ్చుబడిపొయ్యి. కూలీనాలీ చేసుకుని బతికేవోడిని చెట్టుమీందినించి కింద పడి నడుం ఇరగ్గొట్టుకుండాను. అప్పుటినింకా నా బార్యే పోషిస్తావుండాది. పిల్లాపాపల్లేరు. నా పెళ్లాం కస్టం చూస్తావుంటే కళ్లల్లో నీళ్లు తిరగతా వుంటాయి. అయిదు వేలు పించిను వొస్తావుండింది కానీ, అది యాటికి చాలతాది? మా దేవుడు సెంద్రబాబు. చెప్పిన మాట చెల్లించుకున్నాడు. పించిను కాసులు 15 వేలు ఇంటికి వొచ్చి మరీ ఇచ్చి పొయ్యినారు టీడీపీ పుణ్యాత్ములు. సెంద్రప్పకు దండం పెట్టుకోవాల. నా పెళ్లాం ఇంగ కూడా కష్టపడాల్సిందే గానీ, నెలనెలా నాకొచ్చే పించిను కాసులతో ఆమె కష్టం కొంచిం తగ్గతంది. మా అన్న సెంద్రబాబు మా కుటుంబరాన్ని ఆదుకుండాడు. అందుకే లేవలేకపొయ్యినా, నా బార్య సగాయంతో లేచి ఈ చక్కాల కుర్చీలో కుచ్చోని మాయన్న ఫోటో కాడనే ఫోటో దిగతా వుండా. ఆయప్పకు ఏమిచ్చి రుణం తీర్చుకోవల్లో అర్థం గావడం ల్యా' అంటూ శాంతిపురం మండలం బోయినపల్లెకు చెందిన నారాయణప్ప భావోద్వేగంగా మాట్లాడారు. ఈయనకు వచ్చే పించనును మూడు రెట్లు పెంచి రూ.15 వేలు ఇవ్వడంతో ఆనందం వ్యక్తంచేశారు. - కుప్పం

ఏ తోడూ లేని నాకు రూ.6 వేలే ఆధారం



'పుట్టుకతో దివ్యాంగురాలిని. తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతిచెందారు. చెల్లెలు వివాహం చేసుకుని వెళ్లింది. నేను ఒంటరిగా జీవిస్తున్నాను. గతంలో వచ్చే రూ.3 వేల పింఛను సరిపోయేది కాదు. చంద్రన్న ప్రభుత్వం వస్తే రూ.6వేలు ఇస్తానని మాట ఇచ్చారు. ఆ మాటను నిలబెట్టుకుని ఉదయాన్నే రూ.6వేలు ఇంటికి తెచ్చివ్వడం సంతోషంగా ఉంది. ఈ రూ.ఆరు వేలే నాకు ఆధారం' అంటూ సోమలకు చెందిన దివ్యాంగురాలు మలిశెట్టిగారి శంకరమ్మ (30) పేర్కొన్నారు. నడవలేని స్థితిలో ఉన్న తాను గడచిన మూడు నెలలు పింఛను కోసం సచివాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరిగి అవస్థలు పడ్డానని గుర్తుచేసు కున్నారు. ఇప్పుడేమో ఇంటి వద్దకే వచ్చి ఇస్తుండడం ఆనందంగా ఉందన్నారు. - సోమల

జిల్లా అధికారులే హాజరుకావాలి

ప్రతి సోమవారం ఉదయం 10గంటలకు నేనే అటెండెన్స్ వేస్తా ● అర్జీలపై కాలయాపన చేస్తే ఊరుకోను ● కలెక్టర్ సుమిత్‌కుమార్ హెచ్చరిక





అర్జీలివ్వడానికి వేచివున్న బాధితులు, అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్, జేసీ, ఇతర అధికారులు

చిత్తూరు, జూన్ 1: 'ప్రజా ఫిర్యాదుల దినోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను వారం రోజుల్లోపు పరిష్కరించాలి. అర్జీలను కిందిస్థాయి అధికారులకు ఇచ్చి చేతులు దులుపుకొంటే ఊరుకోను. అధికారులే ప్రత్యేకంగా వెళ్లి పరిశీలించాలి. ఇకపై ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులే హాజరు కావాలి. ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు నేనే అటెండెన్స్ వేస్తా. కిందిస్థాయి సిబ్బందిని పంపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటా'నని కలెక్టర్ సుమిత్‌కుమార్ హెచ్చరించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఆయా శాఖ అధికారులు కూడా ప్రజల నుంచి వినతులను స్వీకరించాలన్నారు. అక్కడ పరిష్కారం కానివాటిని ఇక్కడకు పంపాలని సూచించారు. అలా కాకుండా అన్నింటికి ఇక్కడకు పంపితే ఊరుకోనని హెచ్చరించారు. కాగా, సోమవారం 10 నుంచి 15 మంది జిల్లా అధికారులు గైర్హాజరుకావడంపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 104 మంది అర్జీదారులు వినతిపత్రాలను అందించారు. రెవెన్యూశాఖకు 81, డీఆర్‌డీఏకు 12, రోడ్లు, భవనాలు, పౌరసరఫరాల శాఖ, డీఎస్వో, ఆరోగ్యశ్రీ, హౌసింగ్, విభిన్న ప్రతిభావంతులు, ఏపీ ఎస్పీడీసీఎల్ శాఖలకు ఒక్కో అర్జీ వంతున అందాయి. బాధితుల నుంచి కలెక్టర్ సుమిత్‌కుమార్, జేసీ శ్రీనివాసులు, డీఆర్వో పుల్లయ్య, డ్వామా పీడీ రాజశేఖర్, ఇతర జిల్లా అధికారులు వినతిపత్రాలను స్వీకరించారు. అధికారుల దృష్టికి వచ్చిన అర్జీల్లో కొన్ని..

● గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న స్వచ్ఛ భారత్ గ్రీన్ అంబాసిడర్లకు 25 నెలలుగా వేతన బకాయిలు ఇవ్వడం లేదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య అన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు చేసే కార్మికులకు వేతనాలు ఇవ్వకుంటే ఎలా బతుకుతారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ. 10వేలను అమలు చేయాలని కోరారు. నూతన ప్రభుత్వమైన కార్మికుల సమస్యలను పట్టించుకోవాలన్నారు.

● నీరుపారే వంకను భూస్వాములు పూడ్చివేశారని పెనుమూరు మండలం కె.గొల్లపల్లె గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేశారు. వంకను పూడ్చడంతో నీరు పొలాల్లోకి వచ్చే అవకాశం ఉందని, దీనివల్ల పంట పొలాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. జిల్లా అధికారులు సర్వే చేయించి న్యాయం చేయాలని కోరారు.

● చిత్తూరులో పరిశ్రమల నుంచి వచ్చే నీటి కారణంగా భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని చిత్తూరు అభివృద్ధి వేదిక నాయకుడు చైతన్య ఆరోపించారు. నగరంలోని పోతంబట్టు కాలనీలో బోరు నుంచి రంగునీరు వస్తోందన్నారు. రిక్షాకాలనీ, చిత్తూరు మండలంలో ఉన్న కాలనీల్లో పరిశ్రమల కారణంగా రంగునీరు వస్తోందన్నారు. అధికారులు విచారించి న్యాయం చేయాలని కోరారు.

● అంగన్వాడీ భవన నిర్మాణ స్థలాన్ని కొందరు ఆక్రమించారని పెద్దపంజాణి మండలం బెరపల్లె గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఆక్రమణదారులు ప్రహరీగోడను కూల్చి 15సెంట్ల భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని చెప్పారు. స్థానిక అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని, జిల్లా అధికారులు న్యాయం చేయాలని కోరారు.

బాధితులకు సత్వర న్యాయం : ఎస్పీ



బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ మణికంఠ

ప్రజా ఫిర్యాదుల దినోత్సవానికి వచ్చిన అర్జీలపై సత్వర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఎస్పీ మణికంఠ ఆదేశించారు. సోమవారం ఆయన బాధితుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఇందులో వేధింపులు కింద 6, భూ తగాదాల కింద 7, ఆస్తి తగాదాల కింద 5, డబ్బు తగాదాల కింద 11, కుటుంబ తగాదాల కింద 2 అర్జీల వంతున అందాయన్నారు. ఏఎస్పీ అరీఫుల్లా, దిశ డీఎస్పీ సుధాకర్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అత్యున్నత ప్రమాణాలతో పారిశుధ్య చర్యలు చేపట్టాలి

అధికారులతో టీటీడీ ఈవో శ్యామలరావు



అధికారులతో సమీక్షిస్తున్న ఈవో శ్యామలరావు

తిరుమల, జూలై1(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అత్యున్నత ప్రమాణాలతో పారిశుధ్య చర్యలు చేపట్టాలని టీటీడీ ఈవో శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో సోమవారం టీటీడీ జేఈవోలు వీరబ్రహ్మం, గౌతమి, హెల్త్ విభాగం అధికారులతో ఈవో సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తుల క్యూలు విస్తరించిన ప్రాంతంలో తగినంత మంది సిబ్బంది లేకపోవడంతో పారిశుధ్య పనితీరులో లోపం, సమయానికి శానిటరీ మెటీరియల్స్‌ను ఏజెన్సీలు సరిగ్గా సరఫరా చేయకపోవడం, నాణ్యతలేని క్లీనింగ్ సామాన్లను సరఫరా చేయడం తదితర అంశాలపై ఈవో అధికారులతో చర్చించారు. ఈవో మాట్లాడుతూ.. కాంట్రాక్టర్లను కఠినంగా హెచ్చరించాలని, నిబంధనల ప్రకారం సరిపడా సిబ్బంది, మెటీరియల్ సరఫరా చేసి తిరుమలలో పరిశుభ్రత చర్యలు మెరుగుపరిచేందుకు మూడురోజుల సమయం ఇవ్వాలని జేఈవోలను ఆదేశించారు. మూడురోజుల తర్వాత ఆకస్మిక తనిఖీలు చేసేందుకు సీనియర్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసి, తదుపరి చర్యలు తీసుకోవడానికి పారిశుధ్యంపై సవివరమైన నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమీక్షలో ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజీ, ఎస్ఈ2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీఈవో హరికృష్ణ, హెల్త్ ఆఫీసర్ శ్రీదేవి, ఈఈ ఎఫ్ఎంఎస్ శ్రీనివాసరావు, హెల్త్ శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కొవిడ్ సమయంలో తగ్గించిన ప్రసాద దిట్టాన్ని పెంచండి

శ్రీవారి ఆలయానికి సంబంధించిన పలు ఆచార వ్యవహారాలు, వైఖానస ఆగమోపచారాలు, పలు అంశాలపై ఆలయ అర్చకులు, ఆగమ పండితులతో టీటీడీ ఈవో శ్యామలరావు సోమవారం సమీక్షించారు. తిరుమలలో వైఖానస ఆగమం ప్రకారం జరుగుతున్న వివిధ ఆచారాలు, కైంకర్యాల గురించి ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు, గోవిందరాజ దీక్షితులు ఈవోకు వివరించారు. గతంలో ప్రతి సోమవారం ఆర్జితసేవగా నిర్వహించే విశేష సేవను కనీసం ఏడాదిలో ఒక్కసారైనా నిర్వహించాలని కోరారు. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయానికి చెందిన శ్రీనివాస దీక్షితులు మాట్లాడుతూ.. కొవిడ్ సమయంలో తగ్గించిన ప్రసాద దిట్టం ఇంకా కొనసాగుతునే ఉందని, దానిని పెంచాలని ఈవో దృష్టికి తీసుకెళ్లారు. ఆగమ సలహాదారులు ఆలయ ప్రతిష్టకు భంగం కలగకుండా పురాతన సంప్రదాయాలు పరిరక్షించడంలో, ఆచారాలకు విఘాతం కలుగకుండా చూసుకోవడంలో తమ పాత్రను ఈవోకు తెలిపారు. అనంతరం శ్రీవారి అన్నప్రసాదాలపై ఆలయ, పోటు అధికారులతో కూడా ఈవో సమీక్షించారు. ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు, రామకృష్ణదీక్షితులు, డిప్యూటీఈవో లోకనాథం, పోటు పేష్కార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.94 కోట్లు

తిరుమల, జూలై 1 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.94 కోట్లు లభించింది. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ ఆదివారం లెక్కించి సోమవారం ఉదయం ప్రకటించింది. ఆదివారం 81,005 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 28,244 మంది తలనీలాలు సమర్పించారు.

విజిలెన్సు ఏఎస్పీ ఈశ్వర రెడ్డి బదిలీ

తిరుపతి(నేరవిభాగం), జూలై 1: తిరుపతి ప్రాంతీయ విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంటు అదనపు ఎస్పీగా పనిచేస్తున్న ఈశ్వరరెడ్డిని బదిలీ చేస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన్ను డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేసుకోవాలన్నారు. ఈశ్వర రెడ్డి స్థానంలో విజయవాడలో విజిలెన్సు ఎస్పీగా పనిచేస్తున్న కరీముల్లా షరీఫ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

పీఎంకే తాండాలో మళ్లీ ఒంటరి ఏనుగు ప్రత్యక్షం



ఒంటరి ఏనుగు దాడిలో దెబ్బతిన్న టమోటా తోట

రామకుప్పం, జూలై 1: రామకుప్పం మండలం పీఎంతాండా, పీఎంకేతాండాల మధ్య వారం కిందట రైతు కన్నా నాయక్‌ను చంపిన ఒంటరి ఏనుగు ఆదివారం రాత్రి మళ్లీ ప్రత్యక్షమైంది. పీఎంకేతాండా సమీపంలోని ధనపాల్‌నాయక్ టమోటా తోటలో తిన్నంత తిని, పాక్షికంగా ధ్వంసం చేసింది. రైతును పొట్టన పెట్టుకున్న ఒంటరి ఏనుగు మళ్లీ రావడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఒంటరి ఏనుగు కదలికలపై నిఘా ఉంచి పొలాలు, గ్రామాలవైపు రాకుండా చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులను కోరుతున్నారు.

రేపు జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం

చిత్తూరు రూరల్, జూలై 1: జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు జడ్పీ సీఈవో గ్లోరియా ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 1 నుంచి 7 స్థాయీ సంఘాల సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు.

4న కుప్పంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

కుప్పం, జూలై 1: కుప్పంలోని మండల సచివాలయంలో ఈనెల 4వ తేదీన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గంలోని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వీలైనంత మేరకు పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటూ సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు, జూలై 1: జిల్లాలో ఖాళీగా ఉన్న మెయిన్, మినీ, హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా స్త్రీ-శిశు సంక్షేమశాఖ సాధికారత అధికారిణి శైలజ తెలిపారు. 11 మెయిన్, 18 మినీ, 58 హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. రోస్టర్‌పాయింట్లు, కేంద్రాల వారీగా ఖాళీల వివరాలు సీడీపీవో కార్యాలయాల్లో ఉన్నాయన్నారు. అభ్యర్థులు స్థానిక గ్రామ, వార్డు పరిధికి చెంది వివాహితులై ఉండాలన్నారు. పదో తరగతి పాసైన వారు అర్హులన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 19వ తేది సాయంత్రం 5 గంటల్లోపు దరఖాస్తులను ఆయా సీడీపీవో కార్యాలయాల్లో ఇవ్వాలన్నారు.

ట్రాక్టర్‌హెడ్‌లు వచ్చిన వెంటనే పంపిణీ చేస్తాం

చిత్తూరు, జూలై 1: ఎస్సీ కార్పొరేషన్‌లో సబ్సిడీ కింద మంజూరైన వాహనాలను లబ్ధిదారులకు అందించామని, ట్రాక్టర్‌హెడ్‌లు రాని కారణంగా కొన్నింటిని పంపిణీ చేయలేదని ఎస్సీ కార్పొరేషన్ ఇన్‌చార్జి ఈడీ రాజ్యలక్ష్మి తెలిపారు. 'ముళ్లపొదల్లో సబ్సిడీ వాహనాలు' శీర్షికన ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి ఆమె స్పందించారు. 2018-19లో ఎన్ఎస్‌కూ ఎఫ్‌డీసీ పథకం కింద 65 డ్రైనేజీ క్లీనింగ్ మిషన్లు, 30 ట్రాక్టర్లు మంజూరయ్యాయన్నారు. 30 డ్రైనేజి క్లీనింగ్ మిషన్లు, 30 ట్రాక్టర్లను లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. మిగిలిన డ్రైనేజీ క్లీనింగ్ మిషన్లను పంపిణీ చేయడానికి ట్రాక్టర్‌హెడ్‌లను ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో కలెక్టరేట్ ప్రాంగణంలో ఉంచామన్నారు. కాగా వాటిలోని విడిభాగాలన్నింటినీ దొంగలు తీసుకెళ్లారని అక్కడివారే చెబుతున్నారు.

రేపటిలోగా అభ్యర్థులు వ్యయ వివరాలు సమర్పించాలి



అభ్యర్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు కలెక్టరేట్, జూలై 1: ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు తమ వ్యయ వివరాలను ఆర్వోలకు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాలులో వ్యయ పరిశీలకులు శంకర్‌ప్రసాద్ శర్మ, శ్రీనివాస్ ఖన్నా, రోషన్ ఠాకోర్‌తో కలిసి అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు నుంచి ఇప్పటివరకు చేసిన ఎన్నికల ఖర్చుల వివరాలను చాలామంది అభ్యర్థులు అందజేశారన్నారు. మిగిలినవారు ఈనెల 3వ తేదీలోగా అందించాలన్నారు. వ్యయ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.

చిత్తూరు
జీడీ నెల్లూరు/పూతలపట్టు/నగరి

బాధితుల అర్జీలకు సత్వర న్యాయం



అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ అరుణ

చిత్తూరు, జూలై 1: నగరపాలక సంస్థలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఐదు వినతులు అందాయని నగర కమిషనర్ అరుణ తెలిపారు. సోమవారం ఆమె బాధితుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. మెప్మాకు 03, ఇంజనీరింగ్‌కు 01, ప్రజారోగ్యశాఖకు 01 వంతున అర్జీలు అందాయి. అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వర న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంహెచ్‌వో అనిల్‌కుమార్ నాయక్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మండల ఈడిగ సంఘం ఎన్నిక ఏకగ్రీవం



యాదమరి, జూలై 1: మండలంలోని 15 గ్రామాల ఈడిగ సంఘం సోమవారం సమావేశమై మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎం. జగదీష్‌గౌడ్, అధ్యక్షుడిగా దామర్లచెర్ల వెంకటగౌడ్, ప్రధాన కార్యదర్శిగా తోకల లోకగౌడ్‌తో పాటు అన్ని గ్రామాల నుంచి ప్రాతినిధ్యం కల్పిస్తూ కమిటీ ఏర్పాటైంది. సమావేశంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు మద్దిలేటి క్రిష్ణమూర్తి గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల గోపి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కేజీ ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవ కమిటీ ఏర్పాటైందని కమిటీ నాయకులు తెలిపారు.



చంద్రబాబు,పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం

పెనుమూరు, జూలై 1: సామిరెడ్డిపల్లి ఎస్టీకాలనీవాసులు జిల్లా మహిళా అధ్యక్షురాలు కార్జాల అరుణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి, పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. పింఛన్ మొత్తం రూ.7వేలు ఇవ్వడంతో లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది.

అమ్మ పేరుతో అందరూ మొక్క నాటాలి

చిత్తూరు (సెంట్రల్), జూలై 1: అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి భావితరాల పర్యావరణ రక్షణకు ప్రతి ఒక్కరూ నడుంబించాలని మాజీ ఎంపీ దుర్గా రామకృష్ణ పిలుపు నిచ్చారు. ఏక్ పేడ్ మాకే నాం అనే ప్రధాని మోదీ పిలుపు మేరకు సోమవారం స్థానిక డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని కల్పించడానికి మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడిపాల: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆకాంక్ష మేరకు అమ్మ పేరుతో అందరూ మొక్కలు నాటాలని బీజేపీ జిల్లా నాయకుడు చిట్టిబాబు అన్నారు. సోమవారం 197 రామాపురంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు స్వామినాథ్ గౌడ్, టీడీపీ నాయకులు హరిప్రసాద్, శేఖర్, రమేష్ రెడ్డి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన వర్కర్ల నిరసన

చిత్తూరు (సెంట్రల్), జూలై 1: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరి ష్కరించాలని ఆ వర్కర్ల యూనియర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రనాథ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక డీఈవో కార్యాలయం ముందు ఎండీఎం వర్కర్లు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన భోజనం వండాలని సూచించే అధికారులు వర్కర్లకు న్యాయ బద్ధమైన సమస్యలు పరిష్కరించాలన్నారు. రూ.3 వేలు కాకుండా మరింత పెంచాలని కోరారు. ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఏడీ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం సమర్పించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు షాహిన, విజయ, యాగలక్ష్మి, శిల్ప, రోజా పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు

● అధికారులకు ఎమ్మెల్యే థామస్ హెచ్చరిక

పెనుమూరు, జూలై 1: నియోజకవర్గంలో ప్రభుత్వ ఉద్యోగులు గతంలో ఎలా ఉన్నారో నాకు తెలియదు ..ఇకపై ప్రజల కోసం పనిచేయాలి.. లేదంటే మీరే స్వచ్ఛందంగా వెళ్లిపోండని ఎమ్మెల్యే థామస్ అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో పింఛన్ల పంపిణీలో భాగంగా ఆయన మాట్లాడుతూ అవినీతి, అక్రమాలకు ఏ అధికారి పాల్పడినా ఊరుకోమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఏ అవసరం, సమస్య వచ్చినా పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, పోలీసు శాఖలతో పాటు ఇతర అన్ని శాఖల్లో అవినీతికి పాల్పడితే చర్యలుంటాయని హెచ్చరించారు. పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తనపై ఉందన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటానని థామస్ హామీ ఇచ్చారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తులు

చిత్తూరు, జూలై 1: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో రెండవ విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 24వ తేది సాయంత్రం 5 గంటల్లో iti.ap.gov.in అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఐటీఐల అభ్యర్థులకు ఈ నెల 27, 28 తేదీల్లో, ప్రైవేటు ఐటీఐలకు దరఖాస్తులు చేసుకున్నవారికి 29, 30 తేదీల్లో కౌన్సిలింగ్ ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 7799933370, 7799201479 నంబర్లలో సంప్రదించాలన్నారు.

చిత్తూరు, జూలై 1: నగరపాలక సంస్థ పరిధిలో గురువారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పండగ వాతావరణంలో జరిగింది. పెంచిన సొమ్ముతో పాటు ఏప్రిల్ నుంచి జూన్ వరకూ పెరిగిన రూ.వెయ్యితో కలిపి అందివ్వడంతో లబ్దిదారుల ముఖాల్లో ఆనందం విరిసింది. స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, ఇతర ప్రముఖులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛను సొమ్మును ఇళ్ల వద్దే ఇస్తున్నామన్నారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీమేయర్ కఠారి హేమలత, కమిషనర్ అరుణ, మాజీ కార్పొరేటర్లు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. గాంధీ నగర్‌లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు లబ్దిదారులు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌లు పాలాభిషేకం చేశారు.

గుడిపాల: మండల కేంద్రంలో టీడీపీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో ఇంద్రానగర్, అనుపు ఎస్టీ కాలనీలో జరిగిన పింఛన్ పింఛన్ పంపిణీలో ఎమ్మెల్యే జగన్మోహన్ పాల్గొన్నారు. నరహరిపేట హైస్కూల్ ఆవరణలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల గ్రూపులకు రూ.2.56 కోట్ల చెక్‌ను పంపిణీ చేశారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గ్రటాక్ళమిట్టలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జిల్లా నాయకులు చంద్రప్రకాష్, దొరబాబు, మాజీ ఎమ్మెల్యే గాంధీ, టీడీపీ సీనియర్ నాయకులు బాలాజి నాయుడు, రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి హేమాద్రి నాయుడు, చెన్నకేశవులు నాయుడు, మాజీ ఎంపీపీ దీపశ్రీ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల పక్షపాతి చంద్రబాబు

పెనుమూరు : పేద ప్రజల పక్షపాతి, విజనరీ నాయకుడు సీఎం చంద్రబాబు అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కొనియాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న దార్శనికుడన్నారు. సోమవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కార్జాల అరుణ మండల అధ్యక్షులు రుద్రయ్యనాయుడు, హరిబాబునాయుడు, క్రిష్ణమూర్తినాయుడు, తలారిరెడ్డెప్ప, వాసుదేవనాయుడు, శ్రీనివాసులు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహసీల్దారు సుబద్ర ఇతర నాయకులు అధికారులు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు : మండలపరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో సోమవారం ఉదయం పింఛన్ పంపిణీని ఎమ్మెల్యే థామస్ ప్రారంభించారు. టీడీపీనేతలు స్వామిదాస్, వెంకటేష్, దేవసుందరం, జ్యోతిరెడ్డి, రాంబాబురెడ్డి, కేతినేని లోకేష్ నాయుడు, కామసాని కోదండరెడ్డి, ప్రభాకర్‌నాయుడు, ఆంజినేయులుశెట్టి, బీజేపీ ఓబీసీ నేత ఇడగట్టి సుధాకర్, జనసేన నేత సురేష్‌రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, తహసీల్దార్ రవి తదితరులు పాల్గొన్నారు.





చిత్తూరులో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ - పేటమిట్టలో ఎమ్మెల్యే మురళీమోహన్,కలెక్టర్ సుమిత్‌కుమార్ పింఛన్లు పంపిణీచేస్తున్న దృశ్యం

పింఛన్..ఆనందం పంచెన్

ఊరూవాడా పండగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా కార్యక్రమం

శ్రీరంగరాజపురం: మండల పరిషత్ కేంద్రంలో ఎమ్మెల్యే థామస్ పేదలకు పెన్షన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, గుండయ్య, రాజశేఖర్ నాయుడు, వెంకటాచాలం, జలంధర్ నాయుడు, సిద్దయ్యశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: స్థానిక పంచాయితీ కేంద్రం వద్ద ఏర్పాటు చేసి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌పాల్గొన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి యుగంధర్, జనార్ధన్‌రాజు, నాగేశ్వరరాజు, చెంగల్‌రాయుల్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, త్యాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండల కేంద్రంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. అంతకు ముందుగా పింఛనుదారులతో కలసి చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఎంపీడీవో వరప్రసాద్, తహసీల్దార్ జయంత్‌కుమార్, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి పి.మోహన్‌మురళి, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు గురుసాల కిషన్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

పింఛను పెంచిన ఘనత టీడీపీదే : గాలి భానుప్రకాష్

విజయపురం: రూ. 4 వేలకు పింఛను పెంచిన ఘనత టీడీపీకే దక్కుతుందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. ఆలపాకంలో ఆయన పాల్గొన్నారు. ఎంపీడీవో బ్రహ్మయ్య, రాష్ట్ర టీడీపీ బీసీ అధికార ప్రతినిధి చుక్కా ధనుంజయయాదవ్, చిత్తూరు పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యంరాజు తదితరులు పాల్గొన్నారు. **నిండ్ర:** మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు మాజీ చైర్మన్ చక్రపాణి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరావు, కార్యదర్శి విజయ్‌కుమార్, నాయకులు రవినాయుడు, భాస్కర్‌రెడ్డి, ధనంజయులు నాయుడు, దశరదవాసు, బాబుయాదవ్, జగన్, పరదేశి, గాలి రమేష్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు. **నగరి** : నగరి మున్సిపాలిటీలోని చింతలపట్టెడ,వేలావడి దళితవాడలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పింఛన్లు పంపిణీ చేశారు.

ఐరాల : పొలకలలో పింఛను పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మురళిమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల టీడీపీ అధ్యక్షడు గిరిధర్‌బాబు, నాయకులు బత్తలసురేంద్రనాయుడు, ధనంజయనాయుడు, ప్రహ్లాదనాయుడు, దేవాజీ,కొల్లారమేష్ మహిళా నాయకులు లత, స్వర్ణ, ఈవోఆర్డీ కుసుమకుమారి, ఏపీఎం సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

తవణంపల్లె: జి.గొల్లపల్లెలో పింఛను పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే మురళి హాజరై ఇంటి వద్దనే వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. పత్రపల్లె, గొల్లపల్లె, గురుకువారిపల్లె, గాజులపల్లెలో కూడా పింఛన్లు పంపిణీ చేశారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు రాజన్, టీడీపీ మండల అధ్యక్షుడు గాలి దిలీప్, మాజీ జడ్పీటీసీ వెంకటేష్‌చౌదరి, టీడీపీ నాయకులు గిరిధర్‌నాయుడు, రఘురామచౌదరి, పద్మనాభనాయుడు, మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.

పూతలపట్టు: పేటమిట్టలో ఎమ్మెల్యే మురళీమోహన్ పింఛన్లు పంపిణీ చేశారు. కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తారని, లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పి.కొత్తకోట ఉన్నత పాఠశాల ఆవరణంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగిన పెన్షన్ల కార్యక్రమంలో ఆర్డీవో చిన్నయ్య, డీఆర్డీఏ పీడీ తులసి, అమరరాజా బ్యాటరీస్ ఫౌండేషన్ చైర్మన్ గల్లా రామచంద్రనాయుడు, సర్పంచ్ రాధాక్రిష్ణ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, యువరాజులు నాయుడు, మండల కన్వీనర్ దొరబాబు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: చీకూరుపల్లెలో ఎమ్మెల్యే మురళీ మోహన్ పింఛన్లను పంపిణీ చేశారు. యాదమరి మండలంలోని అత్తికారపల్లె, బొమ్మసేను పంచాయతీల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు.







నగరి వేలావడి దళితవాడలో గాలి భాను ప్రకాష్ - గంగాధరనెల్లూరులో ఎమ్మెల్యే థామస్ పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం - చిత్తూరులో ఓ దివ్యాంగుడికి పింఛన్ ఇస్తున్న సచివాలయ ఉద్యోగి

నిత్యాన్నదాన కార్యక్రమానికి రూ. లక్ష విరాళం



ఐరాల(కాణిపాకం), జూలై1!: కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి కర్నూలుకు చెందిన రుద్రనాథ్ సోమవారం రూ.1,00,116 విరాళంగా అందించారు. దాతను ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి ఆలయ మర్యాదలతో ఆహ్వానించి స్వామి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ సూపరింటెండెంట్ వాసు, ఆలయ ఇన్‌స్పెక్టర్ విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 8న వరసిద్ధుడి కానుకలను లెక్కించనున్నట్లు ఈవో వెంకటేశు తెలిపారు.

కలెక్టరేట్ ఏవోగా పార్థసారథి

చిత్తూరు కలెక్టరేట్, జూలై 1: కలెక్టరేట్ పరిపాలనాధికారిగా పార్థసారథి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఈ బాధ్యతలు నిర్వహించిన వెంకటేశ్వరన్ ఆదివారం రిటైరయ్యారు. దీంతో పార్థసారధిని ఏవోగా కలెక్టర్ సుమిత్‌కుమార్ నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. కలెక్టరేట్‌లోని భావిభాగంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పార్థసారథి ప నిచేస్తున్నారు.

అధిక దిగుబడిపై వేరుశనగ రైతులకు శిక్షణ



విత్తనాలు అందజేస్తున్న థామస్

కార్వేటినగరం, జూలై 1: ఆరేకెవిబిపేట గ్రామ పంచాయితీ కేంద్రంలో రాష్ట్ర కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం వేరశనగ రైతుల సూచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ పాల్గొన్నారు. కేంద్ర వ్యవసాయ పరిశోధన మండలి కార్యక్రమానికి తన వంతు సాంకేతిక సహకారాన్ని అందిస్తామన్నారు. అధిక దిగుబడిపై రైతులకు శిక్షణ ఇచ్చారు. సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయి ప్రేమతరు కార్యక్రమం



మొక్కలు నాటుతున్న సేవాసమితి నిర్వాహకులు

చిత్తూరు కల్చరల్, జూలై 1: గిరింపేట గాయత్రినగర్ కాలనిలో సోమవారం సత్యసాయి సేవాసమితి నిర్వాహకులు ప్రేమతరు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనివాసులు సత్యసాయి భజనలు నిర్వహించారు. మొక్కలకు జియోట్యాగ్ ఏర్పాటు చేసి కాలనివాసులకు అప్పగించారు. ా సత్యసాయి సేవాసమితి జిల్లా అధ్యక్షులు యస్. మధుసూదనం మాట్లాడుతూ నగరంలో సత్యసాయి సేవాసమతి ఆధ్వర్యంలో ఇప్పటివవరకు 500 మొక్కలు నాటామని తెలిపారు. నగర కన్వీనర్ పి. శేషనారాయణ, శ్రీ కంఠయ్యలతో పాటు కాలని వాసులు పాల్గొన్నారు.

డయేరియా నివారణపై పోస్టర్ విడుదల



పూతలపట్టు, జూలై 1: డయేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారులు సోమవారం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. స్థానిక టీడీపీ నేత గుంటూరు మురళి, వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ప్రవీణ్, సీహెచ్‌వో శ్రీనివాసమూర్తి, ఎంపీడీపీ ప్రసన్న కుమారి, ఉపాధ్యాయులు వాసుదేవన్ తదితరులు పాల్గొన్నారు.

ఘర్షణ: ఇద్దరిపై కేసు నమోదు

చిత్తూరు, జూలై 1: పాతకక్షలతో జరిగిన ఘర్షణలో ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు రెండో పట్టణ పోలీసులు తెలిపారు. సీఐ ఉలసయ్య వివరాల మేరకు...మురకంబట్టుకు చెందిన కాత్తవరాయన్(67)కు పొరుగున ఉన్న శరవణలకు కొన్నేళ్లుగా పాతకక్షలున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం వీరిద్దరూ ఘర్షణ పడ్డారు. ఇరువురి ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడిని కలిసిన భీమనేని



పాలసముద్రం, జూలై 1: రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు నాయుడు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీవారి ప్రసాదాలను అందించారు. పార్టీ అభివృద్ధిపై ఆయన చర్చించారు.

పాలసముద్రంలో పింఛన్ల పంపిణీ

పాలసముద్రం, జూలై 1: స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పంపిణీ చేశారని కొనియాడారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం పనులను త్వరలో ప్రారంభిస్తారన్నారు..కార్యక్రమంలో ఎంపీపీ శ్యామల, నాయకులు శివప్రకాష్ రాజు, వాసు నాయుడు, శేఖర్ రాజు, జె. విజయ్‌కుమార్, ఎంపీడీవో రామనాథ రెడ్డి, తహసీల్దార్ సుబ్బులక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి



బాలాజి (ఫైల్‌ఫొటో)

బంగారుపాళ్యం, జూలై 1: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అక్కడికక్కడే మృతిచెందాడు. తవణంపల్లె మండలం ఎ. గొల్లపల్లికి చెందిన చంద్రయ్య కుమారుడు బాలాజీ ఆదివారం ద్విచక్ర వాహనంలో బంగారుపాళ్యంకు వచ్చి స్వగ్రామానికి తిరిగి వెళ్తున్నాడు. అరగొండకు వెళ్ళే రహదారిలోని వంకమిట్ట వద్ద గుర్తు తెలియని వాహనం అతడ్ని ఢీకొంది. దీంతో బాలాజి (30) అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పాలశీతలీకరణ కేంద్రం వద్ద పాడిరైతుల ధర్నా



ధర్నా చేస్తున్న పాడిరైతులు

పాలసముద్రం, జూలై 1: స్థానిక పాలశీతలీకరణ కేంద్రం వద్ద పాడిరైతులు సోమవారం ధర్నా చేశారు. ఇక్కడ ఒక ప్రయివేట్ డెయిరీ మండలంలో పాలు సేకరిస్తున్నారు. వెన్న శాతాన్ని బట్టి లీటరుకు రూ.30 నుంచి రూ.32 వరకు చెల్లిస్తున్నారు. పాలఉత్పత్తి పెరగడంతో తమిళనాడులో కొంటూ సోమవారం నుంచి మండలంలో పాల సేకరశ నిలిపివేశారు. దీంతో పాడిరైతులు చిల్లింగ్ సెంటర్ వద్ద ధర్నా చేశారు. ఎమ్మెల్యే థామస్ రావడంతో ఈ విషయం ఈ విషయం తెలియజేశారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పాడిరైతులకు న్యాయం చేయాలని వారు కోరారు.

ఘనంగా మెహన్‌రాజ్ జన్మదిన వేడుక

చిత్తూరు రూరల్, జూలై 1: టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి, మాజీ సర్పంచ్ మోహన్‌రాజ్ జన్మదిన వేడుకలను సోమవారం చిత్తూరు రూరల్ మండలంలోని పాలూరులో నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, టీడీపీ జిల్లా నేత చంద్రప్రకాష్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు హాజరయ్యారు. కేక్ కట్ చేయించారు.

వాడవాడలా చంద్రబాబుకు పాలాభిషేకాలు

నిండ్ర, జూలై 1: పింఛన్ల పంపిణీ సందర్భంగా సోమవారం మండలంలో వాడవాడలా ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు.

చిత్తూరు : ఎన్నికల ముందు దివ్యాంగులు, బధిరులకు పింఛన్‌ను ఇచ్చి మాటను ఎన్డీఏ కూటమి నేతలు నిలబెట్టుకున్నారని వికలాంగుల జేఏసీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇచ్చిన రూ. 3వేల పింఛన్‌ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.6వేలు చేయడం హర్షయమన్నారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు ధనంజయులు, విక్రమ్‌కుమార్, మోహిత్, చంద్రబాబు, దయాకర్, రెడ్డప్ప, జీవిత పాల్గొన్నారు.



చిత్తూరులో వికలాంగుల జేఏసీ పాలాభిషేకం

మైనార్టీ ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పుంగనూరు రూరల్, జూలై1: మైనార్టీ ఐటీఐ కళాశాలలో ప్రవేశాల కోసం అర్హులైన, ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 24వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మొదటి సంవత్సరం కోర్సుల్లో డీజిల్, వెల్డర్, ఫ్యాషన్ డిజైనింగ్, రెండవ సంవత్సరం కోర్సుల్లో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, మోటర్‌వెహికల్ మెకానిక్ తదితర కోర్సుల్లో ఖాళీలు ఉన్నాయని వివరించారు. వివరాల కోసం కళాశాలలో సంప్రదించాలని ఆయన కోరారు.

ఘనంగా డాక్టర్స్ డే



వైద్యాధికారి మల్లికార్జున రెడ్డిని సన్మానిస్తున్న పారామెడికల్ అసోసియేషన్

పలమనేరు, జూలై1 : పలమనేరు బాలికోన్నత పాఠశాల ఆవరణలో సోమవారం డాక్టర్స్ డేను కమ్యూనిటీ పారామెడికల్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధిపై వైద్యాధికారులు అవగాహన కల్పించారు. అనంతరం పలమనేరు, గంగవరం వైద్యాధికారులైన మల్లికార్జునరెడ్డి, శ్రీనివాస్, ఆశలను శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ రాష్ట్ర సహాయకార్యదర్శి జనార్దన్, పలమనేరు డివిజన్ కార్యదర్శి మనోహర్, కోశాధికారి ఎల్ అరుణ, సభ్యులు జయంతి, రెహాబి. ప్రసన్న, లక్ష్మి, కేరున్నీసా పాల్గొన్నారు.

ఆవులపల్లెలో గంగజాతర వేడుకలు

సోమల, జూలై 1: ఆవులపల్లె పంచాయతీలో సోమవారం గంగజాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి పొలిమేర అమ్మవార్లకు మహిళలు దీలు, బోనాలు సమర్పించారు. అలాగే ఆవులపల్లె ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద అమ్మవారిని ప్రతిష్టించి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఉదయం బలిపోతును అమ్మవారికి బలిదానం చేశారు. ఆవులపల్లె, పత్రపల్లె, కొత్తూరు, రామకృష్ణాపురం, పత్రపల్లె క్రాస్ తదితర గ్రామాల నుంచి మహిళలు బోనాలు దీలు తీసుకొని వచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

పింఛన్ల పండుగ.. అసహాయులకు అండగా!





గంగవరం మండల వి.రామాపురంలో పింఛన్ల పంపిణీ,
వి.కోట మండలం గెస్తింపల్లెలో పింఛన్ అందిస్తున్న మండల అధ్యక్షులు రంగనాథ్, సర్పంచ్ విశ్వనాథ్ తదితరులు

కుప్పం/ కుప్పం రూరల్, జూలై 1: కంగుంది పంచాయతీ పరిధిలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీఎస్.మునిరత్నం పింఛన్లను పంపిణీ చేశారు. కుప్పం మండలం చందం పంచాయతీలో సైతం ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. టీడీపీ కుప్పం రూరల్ మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ ఇతర నేతలతో కలిసి వెండుగంపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యూనిట్ ఇన్‌ఛార్జి రమేశ్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు పార్థసారథి, పార్లమెంటు యువత అశోక్, నాయకులు రామచంద్ర, లోకేశ్, మురుగేశ్, నారాయణ పాల్గొన్నారు.

● **అంతర్రాష్ట్ర సర్వీసు ప్రారంభం:**
పింఛన్ల పండుగతోపాటు కుప్పంలో అంతర్రాష్ట్ర సర్వీసు ఆర్టీసీ బస్సును ఎమ్మెల్యే కంచర్ల, టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. సోమవారం మండలంలోని కూసూరు గ్రామంలో కుప్పం నుంచి తమిళనాడు రాష్ట్రం బరుగూరు వెళ్లే రెండవ బస్సు సర్వీసుకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కుప్పం ఆర్టీసీ బస్టాండును మోడల్ బస్ స్టేషన్‌గా రూపొందిస్తామని, చెప్పారు. దీనికోసం డీపీఆర్ తయారు చేయమని రవాణా శాఖ మంత్రిని సీఎం చంద్రబాబు ఆదేశించారని చెప్పారు.

రామకుప్పం: రామకుప్పంలోని కోదండరామనగర్‌లో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టీడీపీ మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, మాజీ అధ్యక్షుడు ఆంజనేయరెడ్డిలు పింఛన్లు పంపిణీ చేశారు. టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పత్రనారాయణాచారిలు బల్ల, వీర్నమల పంచాయతీల్లో, తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షుడు చలపతి, మాజీ చిన్నికృష్ణలు కొంగనపల్లె పంచాయతీలో తెలుగుయువత మండల అధ్యక్షుడు విశ్వనాథ్ పంద్యాలమడుగు పంచాయతీలో, ప్రధాన కార్యదర్శి వెంకటాచలం ముద్దనలపల్లె పంచాయతీలో, బీసీసెల్ జిల్లా నేతలు మనోహర్, గజేంద్రలు 89పెద్దూరు పంచాయతీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. రామకుప్పంలో మాజీ సర్పంచులు సీతాపతి, రామకృష్ణప్ప, నేతలు సలాంసాబ్, నందారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, వెంకటరమణ, ఆదిల్, బాలరాజు, సుబ్రీ, మంజునాథ్, సతీష్, అవినాశ్, అమరనాథ్‌నరసింహులు, పద్మమ్మ, చలపతి, నిసార్, నియాజ్, తదితరులు అన్ని వార్డుల్లో లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. కోడిగుండ్లపల్లెలో టీడీపీ మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులు కేక్ కట్‌చేశారు.

గంగవరం: మండలంలోని అన్ని పంచాయతీల పరిధిలోని గ్రామల్లో సచివాలయ సిబ్బంది తో కలసి టీడీపీ నాయకులు లబ్ధిరులకు ఒక్కొక్కరికి రూ.7 వేల చొప్పున పింఛన్లు పంపిణీచేశారు. టీడీపీ మండల అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రసాద్‌నాయుడు, ప్రతాప్‌రెడ్డి, యుగంధర్, రెడ్డెప్ప, హరి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వి.కోట: టీడీపీ మండల అధ్యక్షులు రంగనాథ్, 175 మంది సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఉదయం కాసేపు సర్వర్లు పనిచేయక పోవడంతో అధికారులు ఇబ్బంది పడ్డారు. ఆపై క్రమేపీ నెట్‌వర్క్ పనిచేయడంతో పింఛన్లు అందజేశారు. అన్ని గ్రామాలో స్థానిక టీడీపీ నేతలు దగ్గరుండి పింఛన్లు పంపిణీ చేశారు. వి.కోటకు సంబంధించి 11,390 మందికి రూ.7.75 కోట్ల నగదు పింఛనుగా పంపిణీ చేశామని అధికారులు తెలియజేశారు.

శాంతిపురం: ఇంటి వద్దకే వెళ్లి రూ.7000లు పెన్షన్లు అందించడంతో అవ్వ తాతల ఆనందానికి అంతులేదని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. గడ్డూరు గ్రామంలో పెంచిన పింఛన్లను వారు పంపిణీ చేశారు. చంద్రబాబు చిత్రపటానికి లబ్ధిదారులు పాలాభిషేకాలు చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు భాష్యం విశ్వనాథ నాయుడు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, క్లస్టర్ ఇన్‌చార్జిలు విజయరామిరెడ్డి, చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ ఎదయకుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగరాజు, యూనిట్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.



కుప్పం మండలం కంగుందిలో వికలాంగునికి పింఛను సొమ్ము అందజేస్తున్న పీఎస్ఎం తదితరులు



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు,



కెంచనబల్లలో మంగళవాయిద్యాల మధ్య చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

పెన్షన్ల పెంపు ఘనత టీడీపీదే

శాంతిపురం, జులై 1 : పెన్షన్లు పెంచిన ఘనత టీడీపీదేనని కుప్పం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాథనాయుడులు పేర్కొన్నారు. సోమవారం మండల పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ నేతలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంత పింఛను ఇవ్వడం లేదని తెలియజేశారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ ఉదయకుమార్, విజయ రామిరెడ్డి, చంద్ర శేఖర్, నాగభూషణంరెడ్డి, గోవిందరాజులు, బాలు, రుద్రప్ప, మణి, నాగరాజు, అనుసూయ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల పీఆర్‌సీ విడుదల చేయాలి

పుంగనూరు రూరల్, జూలై1: విశ్రాంత ఉద్యోగుల పీఆర్సీ, డీఆర్, పీఎఫ్, టీఎప్, ఏపీజీఎల్ఐ బకాయిలు చెల్లించాలని సంఘ రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షుడు గురురాజారావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, వీహెచ్ఎస్ పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం తగ్గించిన అదనపు పింఛన్లును తిరిగి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘనాయకులు తిరుపతి జిల్లా అధ్యక్షుడు కె.ఆర్ శంకర్, సుకుమార్‌బాబు, భరత్‌భూషణ్, రామకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, కేశవరెడ్డి, చంద్రశేఖర్, మునిస్వామిమొదలియార్, రెడ్డెమ్మ, లీలావతమ్మ, రెడ్డికుమారి తదితరులు పాల్గొన్నారు.

ద్రావిడ వర్శిటీ రెగ్యులర్ బోధనేతర సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



కుప్పం, జూలై 1: ద్రావిడ విశ్వవిద్యాలయం రెగ్యులర్ బోధనేతర సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా గుండ్లసాగరం శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా నూరినేని నరేశ్, ఉపాధ్యక్షులుగా కొమ్మినేని లక్ష్మీకుమార్, సహాయ కార్యదర్శిగా టీవీ.మురళి మోహన్, కోశాధికారిగా జువ్వాజి కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా జి.రామప్ప, చంద్రశేఖర్, సోమయ్య, వెంకట స్వామి, పద్మజ, పద్మావతి, సుధాకర్ ఎన్నికయ్యారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం



గోవిందప్ప కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న మునస్వామి తదితరులు

రామకుప్పం, జూలై 1: రామకుప్పం మండలం బల్ల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త గోవిందప్ప శనివారం శాంతిపురం మండలం దండికుప్పం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలకు గురయ్యాడు. కుప్పం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి నాగభూషణం, నేతలు ఎర్రప్ప, శంకర్, మునిరత్నం, చంద్ర, శ్రీనివాసులు, హనుమంతు, పెరియప్ప తదితరులు గోవిందప్ప మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. స్థానిక టీడీపీ శ్రేణులు సమకూర్చిన రూ.10వేలును మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న అధ్యాపకులు, విద్యార్థులు

పలమనేరు, జూలై 1: పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ వెంకటేసులు మాటాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త్ర విభాగం, ఉద్యానవన శాఖ విభాగం అధ్యాపకులు వైస్‌ప్రిన్సిపాల్ షణ్ముగం, సీనియర్ అధ్యాపకులు చిదంబరం, నందీశ్వరయ్య, శశికళ, హేమలత, రవీంద్రనాథ్ రెడ్డి, బెనజీర్, చందు, దుర్గాప్రసాద్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గంగజాతర

వి.కోట, జూలై 1: మండల పరిధిలోని ఎస్.బండపల్లెలో గంగమాంబ జాతర ఘనంగా నిర్వహించారు. గ్రామంలో వెలసిన మూడు ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు పొంగళ్లతో బయలుదేరి పెద్దపులి గంగమ్మ, బాటగంగమ్మ ఆలయాల వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గమ్మ ఆలయం వద్ద మొక్కులు తీర్చుకున్నారు. రాత్రికి అమ్మవారి శిరస్సు పూల గెరిగను వాడ వాడలా ఊరేగించారు.



చౌడేపల్లె పంచాయతీ గోసలకురపల్లెలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు వృద్ధుల పాలాభిషేకం

● పెన్షనర్ల మాట

పెరిగిన పింఛన్లతో భరోసా

పెరిగిన పింఛనుతో తమకు ఆర్థిక భరోసా లభించిందని పెన్షన్‌దారులు ఆనందం వ్యక్తంచేశారు. పింఛనే జీవనాధారమైన చాలామంది.. ఇక మూడుపూటలా తాము తినగలిగే పరిస్థితి వచ్చిందని సంబరపడ్డారు. వారి మాటల్లోనే..
- చిత్తూరు, ఆంధ్రజ్యోతి

ఇక బిడ్డలకు భారమవ్వను



అమ్మా.. ఇన్నాళ్లూ పింఛన్ సొమ్ము సరిపోక అరకొర జీవితాన్ని గడుపుతూ మందులకు ఇబ్బంది పడేదాన్ని. కష్టపడి జీవిస్తున్న బిడ్డలకు భారమయ్యాను. చంద్రబాబు దేవుడిలా మారి మాకు పింఛన్ పెంచారు. ఇక నా తిండికి, మాత్రలకు పింఛను సరిపోతుంది. బిడ్డలకు భారమవ్వను. చంద్రబాబు ప్రభుత్వానికి దండాలు. - మీనాక్షి, సదుం

నిద్రలేచేసరికి చేతికి డబ్బు



ఎన్నికల సమయంలో ఎంతో మంది ఇతర పార్టీల వాళ్లు వచ్చి చంద్రబాబు పింఛన్లు పెంచరు. సకాలంలో ఇంటి వద్ద అందించరంటూ దుష్ప్రచారం చేశారు. నేను నమ్మకపోయినా ఎక్కడో కాస్త సందేహం ఉండేది. నిద్ర లేచి బయటికి రాగానే సచివాలయ ఉద్యోగులు వచ్చి నా చేతిలో రూ.500 నోట్లు 14 పెట్టారు.
- వెంకటప్ప,దిగువగొర్రెలదొడ్డి, గంగవరం మండలం

ప్రశాంతంగా బతికేస్తా



ఎన్నికల సమయంలో నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కాలం గడుపుతుంటారు. కానీ, చంద్రబాబు మాత్రం పెన్షన్ పెంచడంతో పాటు బకాయిలు కలిపి రూ.7 వేలు అందించడం గొప్ప విషయం. ప్రస్తుత పరిస్థితుల్లో బంధువులు కూడా ఇలాంటి సాయం చేయరు. వందేళ్లు దాటిన నేను ఈ డబ్బుతో ప్రశాంతంగా బతికేస్తా. - అవుల మునెమ్మ, రామభద్రాపురం, గుడిపాల

నమ్మి గెలిపించాం



చంద్రబాబు ఎన్నికల సమయంలో పించన్లను పెంచతానన్నారు. చెప్పిన మాట ప్రకారం వెంటనే పింఛన్ పెంచారు. చంద్రబాబు మాటల్ని నమ్మి ఓటేసి గెలిపించాం. ఆయన మాట నిలబెట్టుకోవడంతో మాకు గర్వంగా ఉంది. - నామగిరిబాయి(90), తేరువీధి, పుంగనూరు

దర్జాగా జీవనం సాగిస్తా



చంద్రబాబు ఎన్నికల్లో చెప్పిన మాట నిలబెట్టుకున్నారు. గతంలో నాకు రూ.3 వేలు దివ్యాంగుల పింఛన్ వచ్చేది. ఇప్పుడు రూ.6 వేలు వస్తోంది. దీంతో ఏ చీకు చింతా లేకుండా, ఎవరికి భారమవ్వకుండా దర్జాగా బతికేస్తా. - దొరస్వామి, తాళంబేడు గ్రామం, చిత్తూరు రూరల్ మండలం

గత మూడు నెలలు ఇబ్బంది పెట్టారు



గడచిన మూడు నెలలు పింఛన్ కోసం బ్యాంకులు, సచివాలయాలు చుట్టూ తిరిగి ఎన్నో ఇబ్బందులు పడ్డాను. అప్పట్లో ఎండలు ఎక్కువగా ఉండడంతో సొమ్మసిల్లి పడిపోయాను. పింఛన్ కోసం వెళ్లిన నా వయసువారు బయటి ప్రాంతాల్లో చనిపోయారు. చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.7 వేలను ఇళ్ల ఇవద్దే అందించడం ఆనందంగా ఉంది. రామరాజ్యం చంద్రబాబుతోనే సాధ్యం.
- అర్జునప్ప (90), యామగానిపల్లె, గుడుపల్లె మండలం

జీవితాంతం రుణపడి ఉంటాం



పదేళ్ల కిందట నా భర్త అనారోగ్యంతో మృతి చెందగా, అప్పటి నుంచీ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న నాకు, ఈ పెంచిన పింఛన్ మందులకు ఉపయోగపడుతుంది. మాకు ఇంతటి మేలు చేసిన చంద్రబాబుకు జీవితాంతం రుణపడి ఉంటాం.
- ఆయేషాబేగం, జవుకుపాళ్యం, బైరెడ్డిపల్లె మండలం

ఇంతకన్నా ఏం కావాలి



సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ డబ్బులు పెంచి, ఉద్యోగుల ద్వారా ఒకటో తేదీ ఉదయాన్నే అందించారు. గతంలో మాలాంటి వారికి ఇచ్చే రూ.3 వేలు పింఛన్‌ను ఇప్పుడు రూ.6 వేలకు పెంచారు. ఇక ఏ చీకూ చింతా లేకుండా ప్రశాంతంగా గడిపేస్తాం. ఇంతకన్నా ఏం కావాలి.
- నాగయ్య, దివ్యాంగుడు, వెదురుకుప్పం కాలనీ

ప్రజావ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

పలమనేరు, జూలై1 : కేంద్ర ప్రభుత్వం తీసు కొచ్చిన నూతన న్యాయ చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఇక్కడి మానవహక్కులు, అవినీతినిర్మూలన సంస్థ జిల్లా నాయకులు డీవీ మునిరత్నం, వేలాయుధం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. సోమ వారం వారు ఇక్కడి సంస్థ కార్యాలయంలో మాట్లా డుతూ తాజా చట్టాల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతా రన్నారు. తాజా చట్టాలతో ప్రజాసమస్యలపై పోరాడే వారికి తీరని నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి



పుస్తకాలు, యూనిఫాం అందజేస్తున్న మునస్వామి తదితరులు

రామకుప్పం, జూలై 1: విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని టీడీపీ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి నాగభూషణం కోరారు. సోమవారం వారు బల్ల పంచాయతీ లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలసుబ్రహ్మణ్యం, శంకర్, చంద్ర తదితరులు పాల్గొన్నారు. .

ఇదే.. అప్పుడెందుకు సాధ్యం కాలేదు

వలంటీర్లు లేకున్నా ఇళ్లకు పింఛన్లు ● ఉద్దేశపూర్వకంగా గత మూడు నెలలు ఇబ్బంది పెట్టిన ప్రభుత్వం

చిత్తూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి): అప్పటిలాగే ఇప్పుడూ వలంటీర్లు లేరు. సచివాలయ ఉద్యోగులూ అప్పటివారే. కానీ సోమవారం ఇంటింటికీ పింఛన్ల పంపిణీజరిగింది. అదే.. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఎందుకు సాధ్యం కాలేదు. అంటే.. ఎన్నికల వేళ వైసీపీకి ఉపయోగపడేందుకే ఉద్దేశపూర్వకంగా పింఛన్ల పంపిణీలో వృద్ధులను ఇబ్బంది పెట్టారని తెలుస్తోంది. ఎన్నికల సమయంలో వలంటీర్లతో పింఛన్లు పంపిణీ చేస్తే ఓటర్లను ప్రలోభపెట్టే అవకాశముందని ఎన్నికల సంఘం భావించింది. దీంతో ఎన్నికల కోడ్ వచ్చాక వలంటీర్లతో పంపిణీ చేయొద్దంటూ ఆదేశాలిచ్చింది. దీన్ని వైసీపీ ఎన్నికల్లో తనకు అనుకూలంగా మార్చుకోవాలని భావించింది. పింఛన్ల పంపిణీని టీడీపీ అడ్డుకుందంటూ ప్రచారం చేసింది. సచివాలయాల వద్ద కొందరికి, బ్యాంకు ఖాతాలకు మరికొందరికి పింఛన్ సొమ్మును అందించి ఇబ్బంది పెట్టింది. అప్పట్లో ఎండలు అధికంగా ఉండడంతో పింఛన్ల కోసమని వెళ్లిన వృద్ధుల్లో.. గుడిపాల, కార్వేటినగరం మండలాల్లో ఇద్దరు వడదెబ్బ కారణంగా మృతి చెందారు. సచివాలయం.. ఇతర శాఖల ఉద్యోగులతో ఇళ్ల వద్దే పంపిణీ చేయమని టీడీపీ నాయకులు అధికారులకు వినతిపత్రాలను అందించి పోరాడిన ఫలితం లేకుండా పోయింది. ఇప్పుడు టీడీపీ అధికారంలోకి వచ్చాక వలంటీర్లు లేకున్నా, సచివాలయ సిబ్బందితో ఒకరోజే 94శాతం మందికి పింఛన్లు అందించారు. అప్పట్లో వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఇంటింటికీ పింఛన్లను అందించలేదని ఈ ఘటనతో తేలిపోయింది.



పడిపోయిన నన్ను లేపి నిలబెట్టాడు

'పదేళ్లయింది నా నడుం కింది బాగమంతా చచ్చుబడిపొయ్యి. కూలీనాలీ చేసుకుని బతికేవోడిని చెట్టుమిందినించి కింద పడి నడుం ఇరగ్గొట్టుకుండాను. అప్పటినింకా నా బార్యే పోషిస్తావుండాది. పిల్లాపాపల్లేరు. నా పెళ్లాం కస్టం చూస్తావుంటే కళ్లల్లో నీళ్లు తిరగతా వుంటాయి. అయిదు వేలు పించిను వొస్తావుండింది కానీ, అది యాటికి చాలతాది? మా దేవుడు సెంద్రబాబు. చెప్పిన మాట చెల్లించుకున్నాడు. పించిను కాసులు 15 వేలు ఇంటికి వొచ్చి మరీ ఇచ్చి పొయ్యినారు టీడీపీ పుణ్యాత్ములు. సెంద్రప్పకు దండం పెట్టుకోవాల. నా పెళ్లాం ఇంగ కూడా కష్టపడాల్సిందే గానీ, నెలనెలా నాకొచ్చే పించిను కాసులతో ఆమె కష్టం కొంచెం తగ్గతంది. మా అన్న సెంద్రబాబు మా కుటుంబరాన్ని ఆదుకుండాడు. అందుకే లేవలేకపొయ్యినా, నా బార్య సగాయంతో లేచి ఈ చక్కాల కుర్చీలో కుచ్చోని మాయన్న ఫోటో కాడనే ఫోటో దిగతా వుండా. ఆయప్పకు ఏమిచ్చి రుణం తీర్చుకొవల్లో అర్థం గావడం ల్యా' అంటూ శాంతిపురం మండలం బోయినపల్లెకు చెందిన నారాయణప్ప భావోద్వేగంగా మాట్లాడారు. ఈయనకు వచ్చే పించనును మూడు రెట్లు పెంచి రూ.15 వేలు ఇవ్వడంతో ఆనందం వ్యక్తంచేశారు. - కుప్పం

ఏ తోడూ లేని నాకు రూ.6 వేలే ఆధారం



'పుట్టుకతో దివ్యాంగురాలిని. తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతిచెందారు. చెల్లెలు వివాహం చేసుకుని వెళ్లింది. నేను ఒంటరిగా జీవిస్తున్నాను. గతంలో వచ్చే రూ.3 వేల పింఛను సరిపోయేది కాదు. చంద్రన్న ప్రభుత్వం వస్తే రూ.6వేలు ఇస్తానని మాట ఇచ్చారు. ఆ మాటను నిలబెట్టుకుని ఉదయాన్నే రూ.6వేలు ఇంటికి తెచ్చివ్వడం సంతోషంగా ఉంది. ఈ రూ.ఆరు వేలే నాకు ఆధారం' అంటూ సోమలకు చెందిన దివ్యాంగురాలు మలిశెట్టిగారి శంకరమ్మ (30) పేర్కొన్నారు. నడవలేని స్థితిలో ఉన్న తాను గడచిన మూడు నెలలు పింఛను కోసం సచివాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరిగి అవస్థలు పడ్డాననని గుర్తుచేసు కున్నారు. ఇప్పుడేమో ఇంటి వద్దకే వచ్చి ఇస్తుండడం ఆనందంగా ఉందన్నారు. - సోమల

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

కుప్పం, జూలై 1: పరిసరాల శుభ్రతతోనే ప్రజారోగ్యం సాధ్యమవుతుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. కుప్పం కొత్తపేటలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో సోమవారం అతిసార వ్యాధిపై స్థానికులకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రజలు పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వంలో పారిశుధ్య నిర్వహణ ఘోరంగా తయారైందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోక వచ్చీరాగానే ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలకు ఆరోగ్యపట్ల చైతన్యం కలిగిస్తున్నారని తెలిపారు. కాగా ఆయుష్మాన్ కేంద్రంలో మరిన్ని వసతులు కావాలని వైద్యులు కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అన్నిరకాల వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ కుప్పం నియోజకవర్గ ఇన్‌చార్జి పీఎస్.మునిరత్నం, నియోజకవర్గ విస్తరణ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ బీఆర్.సురేశ్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టీడీపీ కొత్తపేట ఇన్‌చార్జి కన్నన్, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ హరినాథరెడ్డి, వైద్య సిబ్బంది అప్పు ముఖేశ్, కౌన్సిలర్లు దాము, జాకీర్, సురేశ్, వేలు, నాయకులు డాక్టర్ వెంకటేశ్, గోపీనాథ్, నరేశ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటినే తాగాలి

సదుం, జూలై 1: ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చి వడ పోసిన నీటిని తాగాలని చెరుకువారిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి డా.గిరీషా సూచించారు. సోమవారం చెరుకువారిపల్లెలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి 0-5 ఏళ్లలోపు వయస్సున్న చిన్నారులను గుర్తించి వారి తల్లిదండ్రులకు అతిసార వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించారు. ఆగస్టు నెలాఖరు వరకు రెండు నెలలపాటు డయేరియా నియంత్రణ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య సిబ్బంది ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఎస్ ద్రావణం ప్రాధాన్యత గురించి వివరించారు. పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. డయేరియా నియంత్రణ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే హెల్త్ ఆఫీసర్లు, స్థానిక పంచాయతీ సిబ్బందితో కలిసి ప్రతి 15 రోజులకు ఒకసారి గ్రామాల్లోని ఓవర్‌హెడ్ నీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు నారాయణ స్వామి, ఎంపీడీవో రాజశేఖర్, ఆరోగ్య పర్యవేక్షకులు నీలకంఠ, శిఖామణి, జానకి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు దీప, శ్రావణి, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



డయేరియా నియంత్రణ ర్యాలీలో పాల్గొన్న వైద్య ఆరోగ్య సిబ్బంది

రోడ్డుప్రమాదంలో పలువురికి గాయాలు

శాంతిపురం, జులై 1 : కుప్పం--పలమనేరు జాతీయ రహదారిలోని వాదల చెరువు కట్ట సమీపంలోని జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. నంజంపేట గ్రామానికి చెందిన రామప్ప ప్యాసింజర్ ఆటోలో ప్రయాణికులను తీసుకుని కుప్పం నుంచి శాంతిపురం బయలుదేరాడు. వాదల చెరువు కట్ట సమీపంలోని ఈవీఎంఆర్ కాంప్లెక్స్ వద్ద వెళుతుండగా నక్కనపల్లెకు చెందిన తీర్థగిరి ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నాడు. దీంతో ఆటో తిరగబడింది. తీర్థగిరితో పాటు బండిలో ఉన్న మహిళ రత్నమ్మ, ఆటోలో ప్రయాణిస్తున్న చినపాప్పమ్మ, చాన్‌బీ, మైలమ్మ, భారతమ్మ, గౌతం, శ్రీకాంత్, మరి కొంత మంది గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానికులు కొందరిని కుప్పం ప్రభుత్వ ఆస్పత్రికి, మరికొందరిని పీఈఎస్‌కు తరలించారు. రాళ్లబూదుగూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



బోల్తాపడ్డ ఆటో

రోడ్డుపై ఆక్రమణలు తొలగించండి: టీడీపీ

పుంగనూరు రూరల్, జూలై 1: పుంగనూరులో వైసీపీ నేతలు రోడ్డును ఆక్రమించి వ్యాపారుల నుంచి అద్దెలు వసూళ్లు చేస్తున్నారని, వాటిని వెంటనే తొలగించాలని రాజంపేట పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యంరాజు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మినీబైపాస్‌రోడ్డులో జేఎండీ కళ్యాణ మండప సమీపంలో రోడ్డును ఆక్రమించిన చోటును ఆయన పరిశీలించారు. కమిషనర్ నరసింహప్రసాద్‌రెడ్డి స్పందించి వెంటనే ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్యలు తీర్చాలని ఆయన కోరారు.



ఆక్రమణలు తొలగించాలని కోరుతున్న సుబ్రహ్మణ్యంరాజు

ట్రాక్టర్‌హెడ్‌లు వచ్చిన వెంటనే పంపిణీ చేస్తాం

చిత్తూరు, జూలై 1: ఎస్సీ కార్పొరేషన్‌లో సబ్సిడీ కింద మంజూరైన వాహనాలను లబ్ధిదారులకు అందించామని, ట్రాక్టర్‌హెడ్‌లు రాని కారణంగా కొన్నింటిని పంపిణీ చేయలేదని ఎస్సీ కార్పొరేషన్ ఇన్‌చార్జి ఈడీ రాజ్యలక్ష్మి తెలిపారు. 'ముళ్లపొదల్లో సబ్సిడీ వాహనాలు' శీర్షికన ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి ఆమె స్పందించారు. 2018-19లో ఎన్ఎస్‌కూ ఎఫ్‌డీసీ పథకం కింద 65 డ్రైనేజీ క్లీనింగ్ మిషన్లు, 30 ట్రాక్టర్లు మంజూరయ్యాయన్నారు. 30 డ్రైనేజి క్లీనింగ్ మిషన్లు, 30 ట్రాక్టర్లను లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. మిగిలిన డ్రైనేజీ క్లీనింగ్ మిషన్లను పంపిణీ చేయడానికి ట్రాక్టర్‌హెడ్‌లను ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో కలెక్టరేట్ ప్రాంగణంలో ఉంచామన్నారు. కాగా వాటిలోని విడిభాగాలన్నింటినీ దొంగలు తీసుకెళ్లారని అక్కడివారే చెబుతున్నారు.

రేపటిలోగా అభ్యర్థులు వ్యయ వివరాలు సమర్పించాలి

చిత్తూరు కలెక్టరేట్, జూలై 1: ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు తమ వ్యయ వివరాలను ఆర్వోలకు అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాలులో వ్యయ పరిశీలకులు శంకర్‌ప్రసాద్ శర్మ, శ్రీనివాస్ ఖన్నా, రోషన్ రాఠోర్‌తో కలిసి అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు నుంచి ఇప్పటివరకు చేసిన ఎన్నికల ఖర్చుల వివరాలను చాలామంది అభ్యర్థులు అందజేశారన్నారు. మిగిలినవారు ఈనెల 3వ తేదీలోగా అందించాలన్నారు. వ్యయ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.



అభ్యర్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

'ఎన్టీఆర్ భరోసా' చారిత్రాత్మక ఘట్టం: ఎంపీ

చిత్తూరు సిటీ, జూలై 1: ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఒక చారిత్రాత్మక ఘట్టమని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ సోమవారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికలో ఇచ్చిన హామీల మేరకు ఒకటో తేది పండుగ వాతావరణంలో పెంచిన పింఛన్ల పంపిణీని విజయవంతంగా నిర్వహించారన్నారు. జూలై నెల ఇవ్వాల్సిన రూ.4 వేల పింఛను, మూడు నెలల అరియర్స్ కలిపి రూ.7 వేలు అందుకున్న అవ్వాతాతల కళ్లల్లో ఆనందం చూశామన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేయడం దేశ చరిత్రలో ఎక్కడా జరగలేదన్నారు.

కలెక్టర్ అటెండర్ ఆత్మహత్య

చిత్తూరు, జూలై 1: కలెక్టర్ సుమిత్‌కుమార్ వద్ద అటెండర్‌గా పనిచేస్తున్న కుప్పుస్వామి సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం.. సాంఘిక సంక్షేమశాఖకు చెందిన ఈయన డిప్యుటేషన్‌పై కొన్నేళ్లపాటు జేసీ-2 వద్ద అటెండర్‌గా పనిచేశారు. ఇటీవల కలెక్టర్‌కు అవసరం కావడంతో ఆయనకు అటెండర్‌గా చేరారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా సోమవారం ఉదయం ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరేసుకుని మృతి చెందారు. ఇతడికి భార్య, పిల్లలు ఉన్నారు.



కుప్పుస్వామి (ఫైల్ ఫొటో)

పీఎంకే తాండాలో మళ్లీ ఒంటరి ఏనుగు ప్రత్యక్షం



ఒంటరి ఏనుగు దాడిలో దెబ్బతిన్న టమోటా తోట

రామకుప్పం, జూలై 1: రామకుప్పం మండలం పీఎంతాండా, పీఎంకేతాండాల మధ్య వారం కిందట రైతు కన్నా నాయక్‌ను చంపిన ఒంటరి ఏనుగు ఆదివారం రాత్రి మళ్లీ ప్రత్యక్షమైంది. పీఎంకేతాండా సమీపంలోని ధనపాల్‌నాయక్ టమోటా తోటలో తిన్నంత తిని, పాక్షికంగా ధ్వంసం చేసింది. రైతును పొట్టన పెట్టుకున్న ఒంటరి ఏనుగు మళ్లీ రావడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఒంటరి ఏనుగు కదలికలపై నిఘా ఉంచి పొలాలు, గ్రామాలవైపు రాకుండా చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులను కోరుతున్నారు.

రేపు జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం

చిత్తూరు రూరల్, జూలై 1: జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు జడ్పీ సీఈవో గ్లోరియా ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 1 నుంచి 7 స్థాయీ సంఘాల సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు.

4న కుప్పంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

కుప్పం, జూలై 1: కుప్పంలోని మండల సచివాలయంలో ఈనెల 4వ తేదీన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గంలోని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వీలైనంత మేరకు పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటూ సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు, జూలై 1: జిల్లాలో ఖాళీగా ఉన్న మెయిన్, మినీ, హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా స్త్రీ-శిశు సంక్షేమశాఖ సాధికారత అధికారిణి శైలజ తెలిపారు. 11 మెయిన్, 18 మినీ, 58 హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. రోస్టర్‌పాయింట్లు, కేంద్రాల వారీగా ఖాళీల వివరాలు సీడీపీవో కార్యాలయాల్లో ఉన్నాయన్నారు. అభ్యర్థులు స్థానిక గ్రామ, వార్డు పరిధికి చెంది వివాహితులై ఉండాలన్నారు. పదో తరగతి పాసైన వారు అర్హులన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 19వ తేది సాయంత్రం 5 గంటల్లోపు దరఖాస్తులను ఆయా సీడీపీవో కార్యాలయాల్లో ఇవ్వాలన్నారు.

ఆయప్ప సల్లగుండల్ల

● సీఎం చంద్రబాబుకు కుప్పం ఆశీర్వాదం

కుప్పం, జూలై 1: 'ఆయప్ప సల్లగుండల్ల. నా ఆయుష్షు గూడా పోసుకోని కుటుంబరంతో సల్లగా బతకల్ల' కుప్పం నియోజకవర్గ ప్రజలు చంద్రబాబుపై కురిపించిన దీవెనలివి. ఇక్కడినుంచి 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, నాలుగవసారి ముఖ్యమంత్రి అయిన తమ అన్నదమ్ముడు చంద్రబాబుపై ఇక్కడి ప్రజలకు ఎంత ప్రేమ ఉన్నదో, వారు ఆయనను ఎంతగా గుండెల్లో పెట్టుకుని అభిమానిస్తున్నారో పింఛన్ల పంపిణీ సందర్భంగా మరోమారు వెల్లడైంది. వృద్ధులు, దివ్యాంగులు, వ్యాధిగ్రస్తులు అందరూ తమ నాయకుడికి పాలాభిషేకాలు చేయడమేకాక, నిండు నూరేళ్లు వర్ధిల్లమని దీవించారు. వారి మాటల్లోనే వారి చల్లని ఆశీర్వాదాలు విందాం.

● ప్రాణానికి బాగాలేదని కాసులు పంపించాడు



నా వొగిసిప్పుడు తొంబైయేళ్లు. ఎన్టీఆర్ కాలంనింకా పింఛను తీసుకుంటా ఉండా. ఎప్పుడూ ఇన్ని కాసులు నా కళ్ల జూళ్లా. నెలకు రెండు వేలు కాసులు వొచ్చేటివి. అవి నా మొందులకు చాలేదిలా. నా కొడుకుల సంపాదన అంతంత మాత్రమే. ఒక మాత్ర తెచ్చుకుంటే ఇంగో మాత్రకు కాసులుండేవి కావు. నా పెద్ద కొడుకు సెంద్రబాబుకు నాలాంటోళ్ల గురించి తెలుసు. అందుకే నెలకు నాలుగు వేలు పెంచేసినాడు పింఛను. చంద్రబాబు కుటుంబమంతా సల్లగా బతకాల.
- లక్ష్మమ్మ, కుప్పం పురపాలక సంఘం

● కొడుకుల కన్నా ఎక్కువగా ఆదుకున్నాడు



నాకూ కొడుకులు ఉన్నారు. వోళ్ల బతుకులే కనాకష్టంగా ఉండాయి. ఇంగ నన్నేడ జూస్తారు. ఎలచ్చన్ల ముందు సెంద్రబాబు చెబితే ఏందోలే అనుకున్నా. కానీ నా బిడ్డ చెప్పిన మాట నిలబెట్టుకుండాడు. పొయ్యిన మూడు నెలల కాసులతో కలిపి ఏడు వేలు ఇంటికే పంపిచ్చినాడు. నెలకు నాలుగు వేలల్లో మొందూమాకులకు రెండు వేలు పొయ్యినా, మిగిలిన రెండు వేలు ఖర్చులకు సరిపోతాయి. కడుపున పుట్టినోళ్లకన్నా ఎక్కువగా ఆదుకుంటా ఉండాడు సెంద్రబాబు.
- రాజమ్మ, లక్ష్మీపురం, కుప్పం మున్సిపాలిటీ

● దేవుడే వచ్చి ఆదుకుంటున్నాడు



రెండేళ్లయింది నాకు కాలూచెయ్యీ పడిపొయ్యి. మంచంమీదనింకా లేవాలంటే మా ఆడదో, మొగసిన్నోళ్లో చెయ్యి పట్టుకొని లేపల్ల. మొందులు, మాకులకు నెలకు నాల్గైదు వేలు కర్సు పడతా ఉంది. కుటుంబం గడవడమే భారం. ఇప్పుడు సెంద్రబాబు నాలుగు వేలు పింఛను ఇచ్చాడు. మాకు, ఆయప్పకు ఈ రుణానుబంధం ఎప్పటిదో? సల్లగా ఉండమని ఆ గంగమ్మను మొక్కుకోవడం తప్ప కొండంత దేవుడికి ఇంగేం ఇవ్వగలం మేము.
- గంగప్ప, యామగానిపల్లె, గుడుపల్లె మండలం

నా మాత్రలకు ఉపయోగపడుతుంది



రొంపిచెర్ల, జూలై1: చంద్రబాబునాయుడు ఇచ్చిన పెన్షన్‌తో మాకు సంతోషంగా వుంది. నాకు వైసీపీ వారు రూ3వేలు ఇచ్చేవారు. ఇప్పుడు ఎన్టీఆర్ భరోసా ద్వారా రూ4వేలు ఇచ్చారు. నా మాత్రలకు, ఇంటి అవసరాలకు ఉపయోగపడుతుంది. ఈ సహకారం మరవలేను.
- సిరివేలి నగరత్నమ్మ, రొంపిచెర్ల పంచాయతీ, పాలెంవీధి

సోమల కళాశాలలో వైద్యుల దినోత్సవం



కళాశాలలో వైద్యులను సన్మానిస్తున్న అధ్యాపకులు

సోమల, జూలై 1: సోమల జూనియర్ కళాశాలలో జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని పలువురు వైద్యులను అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ గంగాధరంనాయుడు ఆధ్వర్యంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రదీప్‌కుమార్ రెడ్డి, సీహెచ్‌వో అమర్నాథ్, వైద్యసిబ్బందిని అధ్యాపకులు, విద్యార్థులు సన్మానించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గౌతమ్, శివయ్య, వెంకటసుబ్బయ్య, శ్రీకాంత్, నాగరత్న పాల్గొన్నారు.

16 మండలాల్లో వర్షం

చిత్తూరు కలెక్టరేట్, జూలై 1: గడచిన 24 గంటల్లో 16 మండలాల్లో తేలిక పాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసింది. పాలసముద్రంలో 30.2, కార్వేటినగరంలో 21.2, శ్రీరంగరాజపురంలో 18.8, రామకుప్పంలో 18.8, వి.కోటలో 18.0, నగరిలో 11.2, విజయపురంలో 10.8, కుప్పంలో 8.2, బైరాలలో 5.2, వెదురుకుప్పంలో 4.2, నింద్రలో 4.2, గుడిపాలలో 4.2, శాంతిపురంలో 3.6, పెనుమూరు, పూతలపట్టు, చిత్తూరు రూరల్‌లో 1.0 మిమీ వంతున వర్షపాతం నమోదైంది.